

నవతెలంగాణ

1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
సోమవారం 27 మార్చి 2023



సమ్మక్క సారాలమ్మ ఫొటో ఆల్బమ్ బహూకరణ

నవతెలంగాణ-కన్నాయిగూడెం

ఐలాపూర్ సమ్మక్క, సారలమ్మ జాతర ఆలయ అభివృద్ధి కమిటీ ఆదివారం పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ మల్లెల యాదగిరిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. సమ్మక్క సారలమ్మ వనదేవతలు, గుడి, గద్దెల ఫొటో ఆల్బమ్‌ను బహూకరించారు. ఐలాపూర్ సమ్మక్క, సారాలమ్మ ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సమ్మక్క పూజా రుల సంఘం అధ్యక్షులు మల్లెల రవి, సమ్మక్క పూజారి మల్లెల ప్రణయ్, కొమురంభీమ్ యూత్ అధ్యక్షులు పీరిల సురేష్, పెసా గ్రామ కార్యదర్శి, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్, ఆదివాసి విద్యార్థి సంఘం ములుగు జిల్లా ఇంచార్జి నగేష్ , పెద్దలు భాస్కర్,తిరుపతి పాల్గొన్నారు

కదిలొస్తున్న జన చైతన్య యాత్ర

- కేంద్ర బీజేపీ కుట్రలను ఎండగడుతూ..
- నేడు జనగామలో భారీ బహిరంగ సభ

నవతెలంగాణ-జనగామ

కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జన చైతన్య యాత్ర ముందుకు సాగుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా అనుసరించిన కార్పొరేట్ విధానాలతో కార్పొరేట్ శక్తులకు లాభాలు, ప్రజలకు కష్టాలు కలిగించాయని, బీజేపీ విధానాలను ఎండగడుతూ ఈ యాత్ర సాగుతోంది. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సంక్షేమం, మతసామరస్యం ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, కోసం జన చైతన్య యాత్రలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగానే తెలంగాణలో మూడు బృందాలుగా ఏర్పడి బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నారు. ఈ నెల 23వ తేదీన ఆదిలాబాద్‌లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవి రాఘవులు ఈ జన చైతన్య యాత్రను ప్రారంభించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 4 జిల్లాలో, కరీంనగర్ లోని



నాలుగు జిల్లాలు పూర్తిచేసుకుని ఆదివారం సాయంత్రం ఈ యాత్ర సిద్దిపేట జిల్లాలోకి అడుగు పెట్టింది. కాగా జన చైతన్య యాత్ర నేడు జనగామకు చేరుకుంటుంది. కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య నాయకత్వంలో ఆరుగురు సభ్యులతో ఈ యాత్ర సాగుతుంది. యాత్ర బృందం నాయకులు ఎస్ వీరయ్యతో పాటు సభ్యులు టి స్కైలాబ్ బాబు, ఫైళ్ళ ఆశయ్య, పి విజయలక్ష్మి, అడివయ్యా, లేల్లల బాలకృష్ణ, జగదీష్ ఉన్నారు. ఈ జన చైతన్య యాత్ర ఆయా జిల్లాలను తిరుగుతూ బిజెపి కుట్రలను ఎండగడుతూ, ప్రజలను చైతన్యం చేస్తూ నేడు జనగామ జిల్లాకు చేరుకుంటుంది. జనగామ చౌరస్తాలో నేడు సాయంత్రం



5:30 గంటలకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తారు. సభ విజయవంతం కోసం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ల , కరపత్రాలు ఆవిష్కరణ, గ్రామ వాడస్థాయిలో పార్టీ సమావేశాలు నిర్వహించి ప్రచారాన్ని చేపట్టారు. నేడు(సోమవారం) సాయంత్రం నిర్వహించే ఈ సభలో ప్రజలు, మేధావులు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి కోరారు.



కవులు, కళాకారులకు పుట్టినిల్లు 'ఓరుగల్లు'

- ఫౌండర్, చింతం ఫౌండేషన్ చెర్మన్, వరంగల్ గ్రీన్ మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కవులు, కళాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు గడ్డ అని , ఇక్కడి కవులు కళాకారులు ఎందరో పేరు ప్రఖ్యాతలు పొందారని ఫౌండర్, చింతం ఫౌండేషన్ చెర్మన్, వరంగల్ గ్రీన్ మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం అన్నారు. ఆదివారం హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో చింతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రచయిత, దర్శకుడు టి.వి. అశోక్‌కుమార్ అధ్యక్షతన కవులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా సదానందం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాదులో వరంగల్ నగరంలో ఎన్నో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉద్యమ సమయంలో ఎంతోమంది కవులు కళాకారులు తెలంగాణకు గొంతుకై నిలిచారని అన్నారు. అలాంటి కవులను ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కవులల్లో కొత్తతరం కవులు వచ్చే అవసరం ఎంతైనా ఉందని, అందులో ఓరుగల్లు కవులు తలెత్తుకోవాలని సూచించారు. ఈ కవి సమ్మేళనంలో చాలా మంది యువతరం పాల్గొనడం శుభ సూచికమని అన్నారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 75మంది కవులను సత్కరించి, మూమెంటోలు అందించామని తెలిపారు. అంతకుముందు చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో రచయిత, గాయకులు సిరాజోద్దీన్, కవి, రచయిత బిల్లా మహేందర్, విస్డం చారిటబుల్ ట్రస్ట్ అనుమాండ్ల నాగరాజు, కవయిత్రి,రచయిత్రి వి.పద్మవతి, కవులు,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహితుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-గోవిందరావుపేట

కులాంతర వివాహితుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మండలంలోని బుస్సాపురం గ్రామంలో ఆదివారం కుల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుల నిర్మూలన సంఘం గౌరవ అధ్యక్షులు గుత్తా జ్యోత్స్న మాట్లాడుతూ ఇంత చిన్న గ్రామంలో 50 మంది కులాంతర వివాహలు చేసుకోవడం అందరం హర్షించదగ్గ విషయమని అన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయాన్ని సామాజికంగా ప్రతి ఒక్కరూ గుర్తించుకుని అవగాహన పెంచుకొని కులాంతర వివాహాలకై పాటుపడాలని అన్నారు. కుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. మారుతున్న సమాజ రుగ్మతలకు అనుగుణంగా కులాలను పరిగణలోకి తీసుకోకుండా అంతా ఒకే



కులం అన్న భావనతో ఒకే సమాజంలో జీవించాలని సూచించారు. అనంతరం కులంతార వివాహం చేసుకున్న పలు జంటలను సన్మానించి మెమటో అందించి వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకుని సమస్యలుంటే సంప్రదించాలని సూచించారు. అనంతరం గ్రామంలో కులంతర వివాహాలను ప్రోత్సహించిన సర్పంచ్ సింగం శ్రీలత చంద్రయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం బుసాపురం గ్రామ కుల నిర్మూలన సంఘం కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా కొమ్మ శ్రీనివాస్ ఉపకన్వీనర్‌డి వంగ సుజాత సలహాదారు లుగా సర్పంచ్ సింగం శ్రీలత చంద్రయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన సంఘం అధ్యక్షులు ఎండి వహీద్, ఉపాధ్యక్షులు యదార్ల జ్యోతి, డిఎల్ జగదీశం, యూసుఫ్, ప్రధాన కార్యదర్శి డిఎల్ కష్ణ చంద్ సహాయ కార్యదర్శి కందకాల సురేష్ కార్యనిర్వాహక అధికారి బి భాష కార్యవర్గ సభ్యులు అనురాధ పద్మజ కవిత నగేష్ బాబు మానవ వికాస వేదిక అధ్యక్షులు తుమ్మ భాస్కర్ అమ్మ అవయవ నేత్రదాన ప్రోత్సాహక సంఘం నుండి గంజి ఈశ్వర లింగం తదితరులు పాల్గొన్నారు.



కష్టంతో కాదు ఇష్టంతో చదవండి

- జెడ్పీటీసీ పాయం రమణ

నవతెలంగాణ-వెంకటాపురం

10 వ తరగతి విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టం తో చదివితే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించుకోవచ్చని జెడ్పీటీసీ పాయం రమణ విద్యార్థులకు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని భారతి విద్యానికేతన్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ ప్రధానోపాధ్యాయులు బెజ్జని సుజాత అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న జడ్పీటీసీ పాయం రమణ హాజరై మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడి ఇష్టంతో చదివి మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించాలన్నారు. మంచి మార్కులు సాధించి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బెజ్జని దేవుడు, ఉపాధ్యాయులు శ్రీదేవి, 8వ,9వ తరగతి విద్యార్థులు, తదితరులు , పాల్గొన్నారు



ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్

నవతెలంగాణ - ములుగు

సార్వత్రిక పారిశుద్ధ్య లక్ష్యాలను సాధించే దిశగా ములుగు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ గౌస్ తెలిపారు. ఆదివారం అశ్రద్ధ చేయడం వల్ల ఇల్లు ఆఫీసు కార్యాలయాల పరిసరాలు చెత్తా చెదారాలతో నిండిపోయాయని గుర్తించి జిల్లా పోలీస్ సిబ్బందితో స్వచ్ఛ భారత్ కోసం పిలుపునిచ్చారు. ములుగు జిల్లాలోని ప్రతి ఒక్క స్టేషన్ అధికారి తన పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో సిబ్బందితో కలిసి ముందుకు నడవాలని అన్నారు. స్టేషన్ పరిసరాలలో చెత్త వేయనీకుండా, చెత్తకుండీలలోనే వేసే విధంగా చూడాలన్నారు. తప్పనిసరిగా మరుగుదొడ్లు వినియోగించు -కొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అపరిశుభ్రమైన ప్రదేశాలను పరిశుభ్రంగా మార్చడం,సాలిడ్ వేస్ట్, పేరుకుపోయిన చెట్లు, చెత్తని తొలగించడం ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్ సిబ్బంది అధికారులు ములుగు వెంకటాపూర్ మండలాల పరిధి సిబ్బంది అధికారులు ఈ కార్యక్రమంలో నూతన ఉత్సాహంతో పాల్గొన్నారు. మొదటి అడుగుగా ఎస్పీ, జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ చేపట్టారు. విడతలవారీగా హెడ్ క్వార్టర్, అన్ని పోలీస్ స్టేషన్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పని చేయు కార్యాలయం పరిశుభ్రంగా ఉంచే భాద్యత మనదేనని ములుగు భూపాలపల్లి ఓఎస్డి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. ఎస్పీ, సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రపరచడంలో ఆసక్తి చూపించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కమాండెంట్ సదానందం, సిఆర్పిఎఫ్ అధికారులు,స్పెషల్ బ్రాంచ్ సిఐ రవీందర్,ములుగు సీఐ మేకల రంజిత్, ఆర్ఐ అడ్మిన్ సిహెచ్ వెంకట నారాయణ, ఆర్ఐ హెూంగార్డ్ స్వామి, ఆర్ఐ ఎంటిఓ కిరణ్, వెంకటాపూర్ ఎస్సై తాజుద్దీన్, ములుగు ఎస్సై పవన్ కుమార్, ఆర్ఎస్ఐ సంతోష్, ఆర్ఎస్ఐ నిర్మల, ఇతర పోలీస్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఆర్పీఆఫ్-39 బెటాలియన్ ఆధ్వర్యంలో 'సివిక్ యాక్షన్'

- కన్నాయిగూడెం మండలంలో శ్రీకారం చుట్టిన సీఆర్పీఆఫ్ సిబ్బంది...
- పాల్గొన్న జిల్లా పోలీస్ అధికారులు

నవతెలంగాణ-కన్నాయిగూడెం

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ఆదివారం సివిక్ యాక్షన్ ప్రోగ్రాంను సీఆర్పీఆఫ్ 39 బెటాలియాన్ కమాండెంట్ రమాకాంత్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం హాజరయ్యారు. కన్నాయిగూడెంలో నిర్వహించిన మెడికల్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కన్నాయిగూడెం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడం, అందులో మెడికల్ క్యాంపు సీఆర్పీఆఫ్ సిబ్బంది ఏర్పాటు చేయడం అందరికి ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు. అనంతరం యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని కోరుతూ యువతకు ఆటవస్తువులను పంపిణీ చేశారు. అనంతరం సీఆర్పీఆఫ్ కామాండెంట్ రమాకాంత్ పాండా మాట్లాడుతూ.. యువత చదువులతో పాటు ఆటల్లో రాణించాలని, ఉద్యోగాల కోసం ప్రయత్నం చేసే యువతకి సీఆర్పీఆఫ్ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

మహోన్నత కార్యక్రమం

మండలంలోని 39 బెటాలియన్ సీఆర్పీఆఫ్ కమాండెంట్ రమాకాంత్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం ఆదివారం కన్నాయిగూడెం ఆశ్రమ



పాఠశాలలో నిర్వహించడం జరిగింది. గతంలో కూడా కన్నాయిగూడెం మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సీఆర్పీఆఫ్ సిబ్బంది తెలిపారు. ప్రతి ఆరు నెలలకి ఒకసారి సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అవసరమైన నిధులను తమ సిబ్బంది జీతాల నుంచి నెల నెల కొంత మేర పొదుపు చేసి ప్రజలకి అవసరమైన సౌకర్యాలని కల్పించడం జరుగుతుందని తెలిపారు.

భోజన సదుపాయాలు

కన్నాయిగూడెం మండలంలో సీఆర్పీఆఫ్ సిబ్బంది పెద్ద ఎత్తున సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహిస్తుండటంతో మండలంలోని మారుమూల ప్రాంతం నుంచి అనేక మంది ప్రజలు ఉదయం పూటనే వస్తారని ముందే గ్రహించిన స్థానిక సీఆర్పీఎఫ్ జవాన్లు భోజన వసతి ఏర్పాట్లు చేశారు. వృద్ధులు, వికలాంగులు, చంటి పిల్లలతో వచ్చిన మహిళలు భోజన సదుపాయాలు చూసి పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



విశేష స్పందన

మండలంలో ఆదివారం సీఆర్పీఆఫ్ సిబ్బంది సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అయినటు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మాన్ని మండల ప్రజలు, ముఖ్యం గొత్తికోయలు చంటి బిడ్డలతో వచ్చి తమ ఆరోగ్య సమస్యలను డాక్టర్లకి వివరించి మందులు తీసుకోవడం జరిగింది. డాక్టర్ భార్గవి, డాక్టర్ అఖిల ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డీ అశోక్ కుమార్, ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ మండల రాజు, కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్, సీఆర్పీఆఫ్ డాక్టర్ భార్గవి, కన్నాయిగూడెం ప్రాథమిక వైద్యశాల వైద్యులు అఖిల, ఏటూరునాగారం వైద్యులు వర ప్రసాద్, ఏ-39 సీఆర్పీఆఫ్ ఇన్స్పెక్టర్ విపిన్ కుమార్ దాస్ ఎన్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సీహెచ్ నర్సింగారావు, కే రాఘవేంద్ర, పలువురు సివిల్, సీఆర్పీఆఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



పిల్లల భవిష్యత్ కోసమే...

- రాంపూర్ పంచాయతీ ఏర్పాటు : కమిటీ సభ్యులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసమే మే 6,7 తేదీల్లో రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాపన, రాంపూర్ పంచాయతీ ఏర్పాటుకు సన్నద్ధం అయ్యామని రాంపూర్ పంచాయతీ ఏర్పాటు కమిటీ సభ్యులు ములుగు జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామంలో పీఎస్ఆర్ గార్డెన్ లో రాంపూర్ పంచాయతీ బొడ్రాయి ప్రతిష్ఠాపన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పగడాల వాసు ఆధ్వర్యంలో ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన రాంపూర్ ఏరియా వాసుల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సతీష్ మాట్లాడుతూ రాంపూర్ ఏరియాలో ఇల్లు కట్టాలన్నా పొలం కొనాలన్నా అనేక నిబంధనలు, చట్టాలతో అడ్డంకులు సృష్టిస్తూ నోటీసులు పంపిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ కొందరు ఇబ్బందులు సృష్టిస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితి రాను రాను తీవ్రమైతే మన మనుగడ, పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు. దీని నివారణలో భాగంగానే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్న రాంపూర్ ప్రాంతాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసే దిశలో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా అవరోధాలు వచ్చిన అధిగమిస్తూ ఐక్యంగా పంచాయతీ ఏర్పాటుకు పాటు పడదామని అన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే సీతక్క, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌ను, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులను సంప్రదించి వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అవసరమైతే హైదరాబాద్ కూడా వెళ్లాల్సిన పరిస్థితులు రావచ్చని అందుకు అందరం సంసిద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం మరో కమిటీ సభ్యులు పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి మాట్లాడుతూ రాంపూర్ పంచాయతీ ఏర్పాటుకు ముందుగా రాంపూర్ బొడ్రాయి నిర్మాణాన్ని మే 5 నుండి 8 తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తిస్థాయిలో కమిటీ సభ్యులందరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా నిధుల సమీకరణ ఏర్పాట్లు, ఎలాంటి జాప్యం లేకుండా అనుకున్న తేదీల ప్రకారం నిర్వహణ ఏర్పాట్లను సంఘటితంగా చేసుకోవాలని అన్నారు. పంచాయతీ ఏర్పాటుకు బొడ్రాయి ప్రతిష్టాపన ఒక అంకురార్పణ అవుతుందని అన్నారు. ఇప్పటికైనా అందరూ ముందుకు రావాలని, కార్యక్రమాలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఈదునూరి వెంకట పాపిరెడ్డి, సభ్యులు మద్దినేని తేజ రాజు సెగ్గోజు రవీంద్ర చారి, ఇరుగు పైడి లాకావత్ చందూలాల్ సామ రమణమ్మ అనిశట్టి రామకృష్ణ, భోజన సౌకర్య దాతలు మెహర్ బ్రదర్స్ సతీష్ కుమార్ సుధీర్ కుమార్, ఫంక్షన్ హాల్ పన్నాల శ్రీనివాసరెడ్డి, వేద పండితులు డింగిరి రంగాచార్యులు పాల్గొన్నారు.



గోశాల నిర్వహణలో భాగస్వాములు కావాలి

- ఎంజీఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ నవీన్‌కుమార్

నవతెలంగాణ-గణపురం

కోటగుళ్లలోని గోశాల నిర్వహణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గో సంరక్షణకు ముందుకు రావాలని ఎంజీఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ గో-సంపద అందరి బాధ్యతగా భావించి వాటిని రక్షించాలన్నారు. అనంతరం గోశాలలో పనిచేస్తున్న పాణిగంటి గణేష్ కు వేతనం కింద రూ. 15 వేలను అందజేశారు. అనంతరం గోవులకు పండ్లను అందజేశారు పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు నరేష్ వారికి తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలు అందజేశారు.

నవాబ్ అరేబియన్ రెస్టారెంట్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ సుబేదారి లోని పోస్టాఫీస్ ఎదురుగా 3వ అంతస్థులో నిర్వాహకులు రవీంద్ర,సురేష్ రెడ్డి,దిలీప్ రెడ్డి, రాజు నూతనంగా ఏర్పాటు చేసిన నవాబ్ అరేబియన్ రెస్టారెంట్‌ను బ కుడా చైర్మన్ సింగంరెడ్డి సుందర్ రాజు యాదవ్ రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నవాబ్ అరేబియన్ రెస్టారెంట్ నిర్వాహకులు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ కస్టమర్ల కోరిక మేరకు నవాబ్ అరేబియన్ రెస్టారెంట్ మండిని మళ్ళీ పునఃప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నవాబ్ అరేబియన్ రెస్టారెంట్లో రుచికరమైన మండి లభిస్తుందన్నారు. హనుమకొండలో 2018 సంవత్సరం నుండి రెస్టారెంట్ ఏర్పాటు చేసి కస్టమర్ల మన్ననలు పొందామన్నారు. నవాబ్ అరేబియన్ రెస్టారెంట్ పునఃప్రారంభం సందర్భంగా కస్టమర్లకు 10శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్ రావు,బీజేపీ నాయకులు వసంత మహేందర్ రెడ్డి,జాన్సన్,దేవేందర్ రెడ్డి,రాజిరెడ్డి,బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

భయంతోనే రాహుల్ గాంధీపై అనర్హత వేటు : కాంగ్రెస్

నవతెలంగాణ-రేగొండ


పార్లమెంటులో ఆదాని కంపెనీలపై రాహుల్ గాంధీ నిలదీస్తాడనే భయంతోనే ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారని, ఇది సరైంది కాదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని రంగయ్యపల్లి, పెద్దంపల్లి, చెంచుపల్లి రేగొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో ఆత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమం జరిగింది. అనంతరం యాత్రలో భాగంగా పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాలను జీఎస్సార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయా గ్రామాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. పెద్దంపల్లి గ్రామంలో చిన్నపిల్లలకు చాక్లెట్లను పంచి, ఓ ఇంటి వద్ద పిండి వంటలు చేస్తున్న వృద్ధురాలితో మాట్లాడుతూ పిండివంటలు కాల్చారు. అనంతరం పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలల్లో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. అదానీ వ్యవహారంపై చర్చ పెట్టకుండా ఉండేందుకే ప్రధాని మోదీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలేనని తెలిపారు. ఈ కుట్రపై కాంగ్రెస్ న్యాయపోరాటం చేస్తుందని తెలిపారు. దేశ ఐక్యత,



ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టడం, అదానీ - మోడీ చీకటి స్నేహంపై నిలదీయడం, అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడం ప్రధాని మోడీకి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయన్నారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ, అదానీపై చర్చ జరగకుండా బీజేపీ అన్నిరకాలుగాప్రయత్నిస్తోందన్నారు. ఈ కుట్రను న్యాయపోరాటం ద్వారా కాంగ్రెస్ ఛేదిస్తుందని గండ్ర అన్నారు. ఈ యాత్రలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంపటి భువన సుందర్, ఎస్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ భట్టు కరుణాకర్, భూపాలపల్లి టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్, మండల సీనియర్ నాయకులు బుర్ర కొమురయ్య, గూటోజు కిష్టయ్య, మేకల రవికుమార్, బొల్లేపల్లి చంద్రమౌళి, మేకల భిక్షపతి, తిరుపతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి విరోధం : స్వప్నరెడ్డి

కాటారం : రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి విరోధమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంభం సప్న పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అప్రజాస్వామిక పాలన సాగిస్తుందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ లో ప్రధానమంత్రి మోడీ అధికారిక దుర్వినియోగానికి పాల్పడి రాహుల్ గాంధీ పై తప్పుడు సాక్షాధారాలతో కేసు నమోదు చేయించారన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ప్రధాని మోడీ రాహుల్ గాంధీని పార్లమెంటుకు రెండు సంవత్సరాలు అనర్హులుగా ప్రకటించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని అన్నారు. మోడీ చర్యలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీకి అనుకూలంగా సీఎం కేసీఆర్, సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు, తదితర ప్రజాస్వామ్య వాదులంతా రాహుల్‌గాంధీపై వేటును ఖండించడం శుభసూచకమని అన్నారు. రాహుల్ గాంధీ పై తీసుకున్న అనర్హత వేటును ఎత్తివేయాలని కోరారు.



ఆకుల ప్రవీణ్‌కుమార్‌పటేల్‌కు సన్మానం

నవతెలంగాణ- ములుగు

వాస్తు జ్యోతిష్యంలో వైభవ్ సామ్రాట్ అవార్డు పొందిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ ఆకుల ప్రవీణకుమార్ పటేల్‌ను ఆదివారం గట్టమ్మ దేవాలయం సమీపంలో శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ అధ్యక్షులు చింతనిపుల బిక్షపతి, కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఆకుల ప్రవీణ్ కుమార్ పటేల్ వాస్తు జ్యోతిష్యంలో అనతికాలంలో అంచలంచెలుగా ఎదిగి జ్యోతిష్య వైభవ్ సామ్రాట్ అవార్డు పొందడం మున్నూరు కాపు కులానికి గర్వకారణం అని బిక్షపతి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల పెద్దలు, మున్నూరు కాపు సంఘ నాయకులు, మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిట్టల మధుసూదన్ పటేల్, గందే సంజీవరావు పటేల్, ఇరుకుల్ల వీరస్వామి పటేల్, కడారి బుచ్చయ్య పటేల్, గంట్రత్ రవీందర్ పటేల్, కాపిడి సంపత్ కుమార్ పటేల్, బాణాల సుధాకర్ పటేల్, సిరికొండ బలరాం పటేల్, సుతారి సతీష్ పటేల్, ఎడ్ల సంపత్ పటేల్, గందే శీను పటేల్, మున్నూరు కాపు కమిటీ సభ్యులు కుల పెద్దలు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ చేస్తాం : సీఐ

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రధాన రహదారులపై తిరిగే వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని సీఐ బండారి కుమార్ అన్నారు. ఆదివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ములుగు జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు వాహనాదారుల లైసెన్స్,వాహన పత్రాలను పరిశీలించారు. పెండింగ్ చలాన్లను వాహనదారులచే కట్టించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. ఆర్టీఏ నిబంధనల మేరకు ప్రతీ వాహనానికి ముందు,వెనుకాల నంబర్ ప్లేట్ తప్పని సరిగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని సూచించారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే వారి తల్లి దండ్రులపై చర్యలు తప్పవన్నారు. ప్రతీ వ్యక్తి చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు రోడ్డు భద్రత పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది వేనుభూపాల్, సదానందం ఖలీల్ పాల్గొన్నారు.

సామాజిక వడ్డెర న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులుగా గండికోట వెంకట్

నవతెలంగాణ - ములుగు



సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు చల్లా లింగయ్య పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం వడ్డెర న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు గా గండి కోట వెంకట్‌ను ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా లింగయ్య పటేల్ మాట్లాడుతూ కుల సంఘాలు ఐక్యతతో హక్కుల సాధన, ఫెడరేషన్ ఏర్పాటు కు నిధుల కేటాయింపు దిశగా ముందుకు సాగాలని అన్నారు. సకల కులాలతో కలిసి వడ్డెర జనాభా దామాషా ప్రకారం ఫెడరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని వెంకట్ తెలిపారు.





రవీందర్‌రెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధి కత్తిగూడెం యూపీఎస్ ఉపాధ్యాడు గోద రవీందర్‌రెడ్డికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్ఎల్టీఏ రాష్ట్ర బాషోపాధ్యాయ సంఘం ఉత్తమ ఉపాధ్యాయ అవారు లభించింది. శనివారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ అవార్డును రవీందర్‌రెడ్డి అందుకున్నారు. కాగా ఆదివారం జెడ్పీహెచ్ఎస్ రాజుపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేసి రవీందర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రవీందర్ రెడ్డి స్నేహశీలి, హృదయ స్వభావుడు, చక్కని వాక్చాతుర్యం, భాష నైపుణ్యం, సమయస్ఫూర్తి గల ఉపాధ్యాయుడని కొనియాడారు. అనంతరం కాంప్లెక్స్ పరిధి ఉపాధ్యాయులు అభినందించారు.

పూర్వ విద్యార్థుల 'అపూర్వ సమ్మేళనం'



నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 1987-88 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళన కార్య క్రమాన్ని నిర్వహించారు. 35 సంవత్సరాలు గడిచిన సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాటి విద్యార్థులు తలపనేని పద్మారావు, కోడం శ్రీనివాస్, చింత సంపత్, ఎల్.బాస్కర్, పడమటింటి సత్యనారాయణ, శేషు, నిమ్మల రాంబాబు. జలందర్ రెడ్డి తదితరులు నిర్వాహకులుగా వ్యవహరించారు. నాటి గురువులు కె.ఆంజనేయులు, వి.నాగభూషణరావు, కనుకుంట్ల రాజమల్లయ్య, ఎస్.రాంప్రసాద్, శిద్దంశెట్టి రామగోవిందం, కల్యాణపు రమేష్, షేక్ అహ్మద్ మియా, వాల్మీకం కృష్ణమూర్తిని ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఏటా పరిచయ కార్యక్రమాలు నిర్వహించి తమలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న మిత్రులకు అండగా ఉండాలని తీర్మానించారు. కార్యక్రమంలో పాతవాల ప్రధానోపాధ్యాయురాలు పొదెం మేనక, ఎంఎంసీ చైర్మన్ దీగొండ నర్సింహారావు, పూర్వ విద్యార్థులు మన్నెం నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, భద్రయ్య, రమేష్ దాయ్యా, యలమంచలి రవి, రఘువీర్, శిద్దంశెట్టి శ్రీనివాస్, చేరాల రాజేశ్వరరావు, సయ్యద్ హుస్సేన్, మోడెం నర్సయ్య కాండ్రు నర్సింహారావు, లక్ష్మీ, రజని, రమాదేవి, సరస్వతి, ప్రభావతి, ఇందిర, ఉదయశ్రీ, సరోజన, మంజుల, నిర్మల, ఊర్మిళ, అఫ్రశపున్నీసాబేగం , తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనవతెలంగాణ-మంగపేట

మండలం లోని పూరెడుపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ ములుగు ఎమ్మెల్యే సీతక్క చొరవతో మంజూరైన సిసి రోడ్డును కొబ్బరికాయ కొట్టి ప్రారం భించి గ్రామస్తులకు సౌకర్యం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు మౌళిక సదుపా యాలు కల్పించడంలో ఎమ్మెల్యే సీతక్క చొరవవుంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకష్ట, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎట్టి సారయ్య, సీనియర్ నాయకులు కొప్పుల నవీన్, యాస యాకన్న జగన్, మహమ్మద్ జిలానిలు పాల్గొన్నారు.

యోగాను ప్రోత్సహిస్తున్నాం

- శ్రీ గురు యోగాలయం ట్రస్టు వ్యవస్థాపకులు యోగా గురు శివకృష్ణ



నవతెలంగాణ - ములుగు


ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం అందుబాటులో ఉండేలా యోగాను ప్రోత్సహిస్తున్నామని శ్రీగురు యోగాలయం ట్రస్ట్, వ్యవస్థాపకులు, యోగా గురు కే శివకృష్ణ అన్నారు. ట్రస్ట్ అధ్వ ర్యంలో ఉచిత యోగ శిక్షణ , ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ములుగు జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించారు. ములుగులో ప్రతీ నెల మొదటి ఆదివారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఉచిత యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహి స్తున్నారు. అన్లైన్లో 60 సంవత్సరాలు దాటిన పెద్దవారికి ఉచితంగా యోగా తరగతులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

జనార్ధన్‌కు ఉగాది బహుభాషా పురస్కారం



నవతెలంగాణ - శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథ పాలకుడు, రచయిత కందగట్ల జనార్ధన్ ఉగాది బహుబాషా కవి సమ్మేళనంలో పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో చింతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది బహు భాషా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఫౌండేషన్ చైర్మన్, ఎనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, గాయకుడు, కవి మహమ్మద్ సిరాజుద్దీన్, బిల్లా మహేందర్, టీవీ అశోక్, అనుమాండ్ల నాగరాజు చేతుల మీదుగా జనార్దన్ ను శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం అందజేశారు. పురస్కారం అందుకున్న జనార్దన్ ను ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులు అభినందించారు.



అవార్డుతో బాధ్యత పెరిగింది : సర్పంచ్

నవతెలంగాణ-మహాదేవపూర్

పలిమెల జీపికి జాతీయ పంచాయతీ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి అన్నారు. శనివారం సర్పంచ్ పుష్పలత, కార్యదర్శి శ్రీధర్ కు జిల్లా ఉప పంచాయతీ అధికారి సుధీర్ కుమార్ అవార్డు అందజేశారు. కాగా ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడారు. అభివృద్ధికి సహకరించిన జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో అభివృద్ధిలో పంచాయ తీని ముందు వరుసలో ఉంచడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. పలిమేల గ్రామపంచాయతీకి క్లీన్ అండ్ గ్రీన్ విభాగంతోపాటు మరో మూడు పిల్లల స్నేహపూర్వక పంచాయతీ అవార్డు, మహిళల స్నేహ పూర్వక పంచాయతీ అవార్డు, ఆరోగ్య పంచాయతీ అవార్డులు వచ్చా యని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో అందరి సహకారాలతో గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుచ్చక్క ఎంపీడీఓ ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీ కల్యాణి, ఏపిఓ సునీత, ఏఈఓ పృథ్వీరాజ్ ఏపిఎం రవి స్వామి, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌తో ఉచిత వైద్యం

- నమోదులో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం
- పల్లెల్లో ప్రచారం, అవగాహన కరువు
- ఈ నెల 31లోపు తుది గడువు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆయుస్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కింద తెల్ల రేషన్ కార్డు (ఫుడ్ సెక్యూరిటీ కార్డు) కలిగిన వారికి రూ.5 లక్షల వరకు కార్పోరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించేం దుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద రూ.2లక్షల వరకు వైద్య ఖర్చులు చెల్లించేవారు. ఆయుస్మాన్ భారత్, ఆరో గ్యశ్రీ విలీనంతో అదనంగా రూ.లక్షల వరకు లాభం చే కూరనుంది. ఈ మేరకు మండలంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కరువైపోవడంతో ఈకెవైసి మందకొడిగా సాగుతోంది. కొత్త రేషన్ కార్డు నెంబర్ తో అయుస్మాన్ భారత్‌కు అనుసంధానం చేస్తారు. ఆధార్ కార్డు గతంలో రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన సెల్ ఫోన్ నెంబర్‌కు చెబితే ఓటీపీ ద్వారా పొందుపరుస్తారు. అదేవిధంగా ఆయుస్మాన్ కార్డులు ఏప్రిల్ లో అందించను న్నారు. ఈ కార్డుతో దేశంలో ఎక్కడైనా ఆయుస్మాన్ భారత్ సేవలు పొందవచ్చు. ఈ కార్డుతో 1886 రకాల వ్యాధులకు చికిత్స చేస్తారు.ప్రధానంగా మోకాలు చిప్ప మార్పిడి, కిడ్నీ, గుండె మార్పిడి అనేక రకాల వ్యాధులకు శాస్త్ర చికిత్సలు చేయించుకునే వీలుంది. ఆయుస్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉంటె దేశంలో ఏప్రాంతం లోనైనా ఉచిత వైద్య సేవలు పొందేలా రూపొందించారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికి వేరువేరుగా ప్రత్యేక కార్డులు అందజేస్తారు.ప్రతి ఒక్కరూ ఆయుస్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డు పొందేందుకు అర్హులు. ఈ నెల 31 వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంది.ప్రత్యేక కేంద్రము వద్ద ఆరోగ్య మిత్ర, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటా రు. లబ్దిదారి తప్పని సరిగా శిబిరానికి వెళ్ళితే ఫొటో తీసు కొని వివరాలు నమోదు చేసుకుంటారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మొత్తం 8,906మంది లబ్దిదారులు ఉన్నారు. వీరిలో సగం మాత్రమే నమోదు చేసినట్లుగా తెలిసింది.



కనిపించని శిబిరాలు

ఈ పథకంపై ఏఎన్ఎం, ఆరోగ్య మిత్ర, ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు.వారు మండలంలోని ఆయా గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తూ, వివరాలు నమోదు చేయాల్సి ఉంది.అయితే మండలంలో ఎక్కడ కూడా శిబిరాలు కనిపించడం లేదు.ఈ పథకంపై ప్రచారం కూడా కరువైంది. దీంతో ఆశించిన లక్ష్యం నెరవేరేలా కనిపించడం లేదు.ఆయుస్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ పతకంపై గ్రామీణులకు కనీస అవగాహన లేదు. ప్రయివేటు ఏజన్సీలతో కలిసి పథకం కోసం వివరాలను నమోదు చేయిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఎక్కడికక్కడా సామాగ్ర సమాచారం సేకరిస్తున్నారు. తెల్ల రేషన్‌కార్డుతో అనుసంధానం చేస్తున్నారు. మండ లంలో అంతంతా మాత్రమే ప్రజలకు తెలియడంతో వారు వెళ్లక పోవడంతో ఆయా గ్రామాలు వార్డుల్లో స్వచ్ఛందగా వివరాలు సమర్పించడానికి ప్రజలు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

అవగాహన కల్పించాలి : అక్కల బసవు యదవ్, ప్రజా సంఘాల నాయకుడు

నిరుపేదల కోసం కేంద్రము ప్రవేశపెట్టిన ఆయుస్మాన్ భారత్ పై మండలంలో ప్రచారం లేకపోవడంతో తెల్ల రేషన్ కార్డుదారులు ఇబ్బందులకు గురైయ్యే అవకాశం ఉంది.ఆయుస్మాన్ భారత్ రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం ఉంటుంది.ఇప్పటికైనా అధికారులు ప్రజలకు అవగాహన నిర్వహించి, ఈ కేవైసి చేయించేలా చర్యలు చేపట్టాలి.

మోడల్ హాస్టల్‌లో వార్డెన్ నియమించాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్



నవతెలంగాణ - ములుగు

మోడల్ హాస్టల్‌లో వార్డెన్లను నియమించాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకుల కోయిల బాలిశ్వర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఆది వారం వావిలాల సుమంత్ అధ్యక్షన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ ములుగు మండల నాయకులు కోయిల బాలిశ్వర్ హాజరు అయి మాట్లాడారు.జిల్లా కేంద్రంలో బండారుపల్లిలో మోడల్ పాఠశాల గర్ల్స్ హాస్టల్‌లో వార్డెన్ లేక విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలలు పూర్తి కా వస్తున్న ఇప్పటివరకు వార్డెన్ లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. పేద మధ్య తరగతి విద్యా ర్థులకు వార్డెన్ లేక మెనూ ప్రకారం భోజనం పెట్టక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటో చార్జీల భారంతో దినం తప్పించి దినం పాఠశాలకు వెళ్లే దుస్థితి నెలకొందన్నారు. విద్యార్థులకు మోడల్ పాఠశాలకు , పాఠశాల సమయంలో బస్సు సౌకర్యం లేక విద్యార్థులకు చ దువులకు దూరం అవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పో రాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జాగటి రవితేజ, మందపల్లి స్వామి, కోవెల శివకేశవ, వావిలాల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం



నవతెలంగాణ - ఐనవోలు

మండలం నందనం గ్రామం లో వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ ఆదేశాల మేరకు ఆదివారం నందనం గ్రామం లోని మండల సమన్వయ కమి టీ గ్రామ ఇన్చార్జులు, గ్రామ సమన్వయ కమిటీ, అనుబంధ సంఘాలతో సమీక్ష సమావేశం మండల సమన్వయ కమిటీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 100 ఓట్ల ఇన్‌చార్జ్‌లతో గ్రామ సమస్యలపై చర్చించారు. నందనం గ్రామంలో పలు అభివృద్ధి పనుల తో పాటు పెండింగ్ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి గ్రామం మరింత అభివృద్ధి జరిగేలా కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి ని ప్రజల దష్టి కి తీసుకెళ్లి ప్రతిపక్షాలను తిప్పికొట్టేలా సోషల్ మీడియా ముందుండాలన్నారు. గ్రామాల్లో అన్ని అనుబంధ కమిటీలను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీ రాములు,ఐనవోలు వైస్ ఎంపీపీ తంపుల మోహన్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు,దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు,మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి బుర్ర రాజశేఖర్,నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవిందర్ , సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్, సర్పంచ్ యాకర మంజుల యాదగిరి, గ్రామ అధ్యక్షులు జున్న లవన్, వార్డు మెంబర్లు సుదర్శన్, రాజశేఖర్,రవి,బిఆరెస్ నాయకులు దేవదాసు, ఎస్సి సెల్, మహిళా విభాగం, యూత్, సోషల్ మీడియా ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐకి సిబ్బంది ఘన స్వాగతం





నవతెలంగాణ-వేలేరు

వేలేరు ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డి హరితను ఏఎస్సై భీంరెడ్డి,హెడ్ కానిస్టేబుల్ మహ్మద్ సలీం పాషా,లక్ష్మణ్, సిబ్బంది శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ఎస్సై హరిత సిబ్బందితో సమావేశం ఏర్పరచి విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. మండలంలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి

- నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బిక్షపతి, సంపత్ కుమార్
- శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా చింతనిప్పుల బిక్షపతి

నవతెలంగాణ - ములుగు

మున్నూరు కాపుల అభివద్ధికి ఐక్యతకు కషి చేస్తానని శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి అన్నారు. ఆదివారం ఘట్టమ్మ దేవాలయం ఆవరణలో శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం నూతన కమిటీని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా చింతనిప్పుల బిక్షపతి, ఉపాధ్యక్షులుగా సముద్రాల రఘోత్తం, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల సంపత్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా సూర రఘు, కోశాధికారిగా గాదె రాజు, ఆడిటర్గా సత్తు రామనాథం, డైరెక్టర్స్ గా అనుముల సురేష్, గందె మధు, గాదె వేణు, ఆకుల రాజు, సుంకరి కిరణ్, శీలం వేణు, అకౌంటెంట్గా చక్రపు రాజు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ సంఘ సభ్యులు నాపై నమ్మకంతో ఈ పదవిని కట్టపెట్టినందుకు సంఘ బలోపే దానికి, సంఘసంస్కరణను చట్టబద్ధంగా నిర్వహిస్తానని, ప్రతి సభ్యుణ్ణి కలుపుకొని పోయి సంఘ అభివద్ధికి ఎలాంటి వివక్షత లేకుండా కషి చేస్తానని హామీ ఇచ్చారు. నాకు పదవి కట్టబెట్టిన సంఘ సభ్యులందరికీ కమిటీ తరపున కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.



స్నేహితుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-గణపురం

మండలంలో1991-92 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన బండారి భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివా రం బాధిత కుటుంబానికి తోటి స్నేహితులు చేయూత అందిం చారు. మృతుడి కుమార్తె దీక్షిత పేరిట రూ.53000, సేవ్ ద లైఫ్ ఆర్గనైజేషన్ తరుపున రూ.19000 మొత్తం రూ.72000 దీక్షిత పేరిట పోస్టాఫీసులో ఫిక్స్ డిపాజిట్ చేసి పాపకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్క శేఖర్‌గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, రెబ్బ ప్రసాద్, అమిరిశెట్టి సారంగపాణి, బి మొగిలి, కె.ప్రభాకర్, ముక్కెర శంకర్, ఎన్ రవీందర్, సేవ్ ద లైఫ్ ఆర్గనైజేషన్ సభ్యులు రౌతు రాజు, సూర్యదేవర కార్తిక్, టి సాయి తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు పరామర్శ

నవ తెలంగాణ - నడికూడ

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు కౌకొండ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముక్కెర రాజు తండ్రి ముక్కెర దశరథం, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు యండి.సాధిక్ పాషా తల్లి జైనాబి మరణించగా బీఆర్ఎస్ నాయకులు వారి కుటుంబసభ్యులను ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్ ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. వినయ్ కుటుంబ సభ్యులకి మండల సమన్వయ కమిటీ తరుపున ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బొల్లె బిక్షపతి, దళిత బంధు జిల్లా సభ్యులు మచ్చ రవీందర్, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధానకార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, ఉపాధ్యక్షులు సురేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు తిప్పర్తి సాంబశివ రెడ్డి, పరకాల పట్టణ అధ్యక్షులు శ్రీను, నాయకులు పసుల రమేష్, కౌకొండ గ్రామ సర్పంచ్ మేకల రమేష్, ఉప సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ మేకల సతీష్, మాజీ అధ్యక్షులు శంకరావు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టు పై నుంచి కిందపడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు గొడిశాల కుమారస్వామి తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు జారి కిందపడి తీవ్రంగా గాయపడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానిక గీత కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుమారస్వామి తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు జారి కింద పడిపోగా గుర్తించిన గీత కార్మికులు ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చేతికి, కాళ్లకు, పక్కటెముకలకు తీవ్ర గాయాలు అయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద గీత కార్మికుడిని ఆదుకోవాలని గీత కార్మిక సంఘం అధ్యక్షుడు గొడిశాల రవి గౌడ్ కోరారు.

'మార్చి28న యూఎస్‌పిసి మహాధర్నా'

నవతెలంగాణ-సుబేదారి

మార్చి28న యూఎస్ పి సి మహాధర్నాను విజయవంతం చేయండని డిటిఎఫ్ హనుమకొండ జిల్లాశాఖ అధ్యక్షులు కె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి టి సుదర్శనం పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలని, ఎయిడెడ్ టీచర్ల వేతనాలు విడుదల చేయాలని, ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ మార్చి 31 లోపు క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మార్చి 28 న హైదరాబాద్ ధర్నా చౌక్,ఇందిరా పార్కు వద్ద నిర్వహిస్తున్నామని అన్నారు. ఈమహా ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోరుతున్నారన్నారు.



మోడీ నియంతృత్వ విధానాన్ని అంతం చేయాలి : కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-గీసుగొండ(ఆత్మకూర్)

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గీసుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీ మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీని పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం మోడీ నియంతృత్వ పాలనకు నిదర్శనం అన్నారు. దేశంలో బీజేపీ వ్యతిరేక పాలనపై రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాన్ని తట్టుకోలేక ఇలాంటి కుట్రకు బీజేపీ తెర లేపిందని మండిపడ్డారు. మోదీ అధానీల బంధం గురించి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేసిన భారత్ జోడో యాత్రలో దేశ ప్రజలకు,పార్లమెంట్ లో ప్రశ్నించినందుకు కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. దేశ ప్రజల సంపద అదాని కుంభకోణంలో మోసపోయారని దానిపై పార్లమెంటరీ కమిటీ వేసి విచారించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిపక్షాలు పట్టు పడితే దానిపై స్పందించని ప్రభుత్వం కేవలం ఒక్క రోజులో రాహుల్ గాంధీ నీ ఎంపీగా అనర్హత వేటు వేయడం కుట్ర అని తెలిపారు. రానున్న రోజుల్లో బిజెపిని తరిమికొడతామని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయాలను బట్టి బీజేపీ ప్రభుత్వం పై గల్లి నుండి ఢిల్లీ వరకుపోరాటం చేస్తామని హెచ్చరించారు. టిఎస్పిఎస్సి పేపర్ లీక్ విషయంలో కెసిఆర్ ప్రతిపక్ష పార్టీ నాయకులు రేవంత్ రెడ్డికి సిట్ నోటీసులు పంపడం కాదని టీఎస్పీఎస్సీ పై సీటింగ్ జడ్జి ద్వారా విచారణ చేయించి పేపర్ లీక్ విషయంలో నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ, కెసిఆర్ నియంతృత్వ విధానాన్ని అంతం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావే శంలో జిల్లా నాయకులు చాడా కొమురారెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాపు స్వామి,వంచనగిరి ఎంపీటీసీ సారంగం,కొనయిమాకుల గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్,రాజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చిట్యాల

పార్లమెంటులో రాహుల్ గాంధీపై అనర్హత వేటు ను నిరసిస్తూ మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ ఉపాధ్య క్షులు కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం దహనం చేశారు. అనంతరం నాయ కులు మాట్లాడుతూ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వెంటనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం కుట్రపూరితమైన రాజకీయాల చేస్తూ రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు బనాయిస్తుందని అన్నారు. వెంటనే రాహుల్ గాంధీ పై వేసిన అనార్హత వేటును ఉపసరిం చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రవీందర్, సర్వ శరత్, రాకేష్ నాగరాజ్ , రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ- మహదేవపూర్

రాహుల్ గాంధీని పార్లమెంట్ నుండి సస్పెండ్ చేస్తూ, లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మహదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాన కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహదేవపూర్ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కోట రాజబాబు, జెడ్పీటీసీ గుడల అరుణ శ్రీనివాస్, ఎంపీటీసీ అకుతోట సుధాకర్ కుదుర్పల్లి సర్పంచ్ కోట సమ్మయ్య, బ్రాహ్మణ పల్లి సర్పంచ్ అశోక్ రావు మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ అశ్రార్ ఖురీషి, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ రాజబాబు, వార్డు సభ్యులు రవిచందర్ ఉస్మాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు

పేపర్ లీక్ కారకులను శిక్షించాలి : బీజేవైఎం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కి సంబంధించిన వారిని వెంటనే శిక్షించాలని, సంఘటనపై హై కోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని,పరీక్షలకు హాజరైన ప్రతి విద్యార్థికి రు.లక్ష నష్టపరిహారం ఇవ్వాలని, నష్ట పోయిన విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలని బీజేవైఎం డిమాండ్ చేసింది. ఆదివారం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ గొర్ల కాపరి రాష్ట్ర కన్వీనర్ ఎర్రగొల్ల శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ జిల్లా నాయకులు, జనగాని కష్టయ్య, ఆడెపు శ్రీవర్ధన్, వెంకటేష్, అశోక్, వెంకటేష్, బీజేవైఎం జిల్లా నాయకులు రాజుయాదవ్, వెంకటేష్, దేవేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు వినయ్‌గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు

లబ్దిదారుకు ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-మహదేవపూర్

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో పలిమెల మండలానికి చెందిన జనగామ కవితకు రూ.2లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది. ఆదివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారుకు ఎల్ఓసీని అందజేశారు. యూత్ కాంగ్రెస్ పలిమెల మండల అధ్యక్షుడు దందేర రాజేందర్, తదితరులు ఉన్నారు.

చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - ఐనవోలు

చలో ఢిల్లీ ఏఐకేఎస్ పిలుపు మేరకు ఐనవోలు మండలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యవసాయ కూలీల ఉపాధిని దెబ్బతీసే విధానాలు ఉపసంహ రించు కోవాలని కిసాన్ మజ్దూర్ సంఘర్ష యాత్ర పిలుపులో భాగంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ మండలంలో జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు మడిగె నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరణకు సిద్ధం చేస్తుందన్నారు. మరోవైపు వ్యవసాయ రంగాన్ని గ్రీన్ మార్కెట్ కో-ఆపరేటివ్ వ్యవస్థను కబలించేలా కార్పొరేట్ సంస్థలు ఎదురుచూస్తున్నా యన్నారు. ఈ విధానాలపై రైతులను చైతన్యం చేస్తున్నామన్నారు వివిధ గ్రామాల్లో పర్యటించి చలో ఢిల్లీ గురించి వివరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐకేస్ మండల ప్రధానకార్యదర్శి మేకిరి మోహన్‌రావు, గౌరవ సలహా దారులు కూస చిరంజీవిరెడ్డి , కోశాధికారి కొనకటి శంకర్ రెడ్డి, మెరుగు రవీందర్, పెంతలింగ రెడ్డి, సెంచు కుమార్ కుసంబ మోహన్ రావు, పెంతల అశోక్ రెడ్డి, బరిగల రమేష్, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.




మిత్రుడి తల్లి మృతి.. ఆర్ఎంపీల ఘన నివాళి

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ యండి సాధిక్ పాషా తల్లి జైనాబీ(65) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందారు. విషయం తెలిసిన వెంటనే ఆదివారం నడికుడ మండల ఆర్ఎంపీ డాక్టర్లు మిత్రుడి తల్లికి నివాళులర్పించి ప్రగాడ సానుభూతి తెలిపారు. మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దావు రాజిరెడ్డి, హనుమకొండ జిల్లా ఇంచార్జ్ ఓరుగంటి రమేష్, సలహాదారుడు కుసుమ శోభన్ బాబు, కోశాధికారి మార్త సురేష్. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కుసుమ రతీష్, వైద్య మిత్రులు దాసరి జయ సాగర్, యండి యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.







ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టరేట్ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాంను ఆదివారం జిల్లా కలెక్టర్ సి హెచ్.శివ లింగయ్య తనిఖీ చేశారు. గోదాంలో జరుగుతున్న వివి ప్యాట్స్ పని తీరును ఈసిఎల్ కంపెనీ ఇంజనీర్లు, ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీలు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ఎన్నికల పర్యవేక్షకులు గంగా భవాని, ఎలక్షన్ డిటి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శోభయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఏప్రిల్ 6న జరిగే వీర హనుమాన్ శోభాయాత్ర గోడపత్రికను ఆదివారం కాశిబుగ్గలోని శివాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పి వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా హనుమాన్ శోభాయాత్ర నగరంలోని రంగశాయిపేట నుండి పద్మాక్షి దేవాలయం వరకు బైక్ ర్యాలీ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రిషి, రవికుమార్, తౌటం తిరుమల్, కిషన్ రావు, సముద్రాల పరమేశ్వర్, కోమాకుల నాగరాజు, ఓం ప్రకాష్ కొలారియా, రఘునారెడ్డి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్


నవతెలంగాణ-మహబూబాబాద్



పేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా ఇస్తుందని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఆదివారం మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన మొత్తం 56 మంది లబ్ధిదారులకు 20,66,500 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, కురవి ఆలయ కమిటీ చైర్మన్ రాము నాయక్, మంగపతి రావు గారు ఆకుల రమేష్, పొన్నాల యుగేందర్, ఆసిఫ్ అలీ, మానాది రాజేష్, బాణోత్ రాము నాయక్ బండమీద సంపత్, గుగులోత్ గణేష్, తూము సత్యం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీకి చెందిన వడిపల్లి సుశీలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం ఎంపీ మాలోత్ కవిత చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్ ఖర్చుల నిమిత్తం మంజూరైన 38,500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును సర్పంచ్ పోలెబోయిన వెంకటేశ్వర్లు సమక్షంలో అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వడిపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో పాల్గొననున్న కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొననున్నట్లు డిపిఆర్ఓ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు బయ్యారం తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలియజేశారు. డివిజన్ పరిధిలోని మండలాల అధికారులు తప్పని సరిగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలు తమ దరఖాస్తులను అందజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ఎన్టీఆర్ నగర్ సమస్యలను పరిష్కరిస్తా

14వ డివిజన్ కార్పొరేటర్ సులోచన సారయ్య



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎన్టీఆర్‌నగర్ కాలనీలో మిగిలిన అభివృద్ధి పనులను తొందరలోనే ప్రారంభిస్తామని 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సహకారంతో కాలనీలోని సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కమిటీ హాల్ నిర్మాణం, స్మశాన వాటిక అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఆరేపల్లిలోని వజ్ర గార్డెన్‌లో జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, సీనియర్ నాయకులు కొత్తపల్లి యాదగిరి, కట్ల నాగరాజు, పిట్ట నగేష్, ఆర్మూర్ కుమార్, ల్యాగల బిక్షపతి, కొమ్ము కుమార్, పల్లెపాటి రమేష్ రెడ్డి, బొల్లం నరేష్, అంజయ్య, కస్తూరి భరత్, ప్రశాంత్, ఆకుల వనజ, యాకూబి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వరంగల్

హన్మకొండ జిల్లా రంగంపేట భద్రకాళి గుడి సమీపంలో ఆదివారం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నూతన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు దేశ్ పాండే ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించారు.ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గణపతి శర్మ,కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యకుడు అమర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, రవి తేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అంతరం గణపతి శర్మ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

అప్తాల్మిక్ ఆఫీసర్స్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు



కంటి వెలుగులో పని చేసే అప్తాల్మిక్ ఆఫీసర్స్ జిల్లా కమిటీ నూతన కార్యవర్గాన్ని డివిజన్ కేంద్రంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాంకుడోత్ భాస్కర్, ఉపాధ్యక్షులుగా వడ్లమూడి శరత్, జాటోతు సాయిచంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలేరు పూర్ణచందర్, జనరల్ సెక్రెటరీ గుగులోతు వెంకన్న, జాయింట్ సెక్రటరీ దేవర శ్యామ్, అడ్వైజర్ మంద మాధవ్, ఉబ్బాని అంజయ్య, కోశాధికారి సతీష్, కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్,శ్వేత,భాషా,మహేష్,స్పందన,సందీప్తి, కిషన్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మెడికల్ కళాశాల ఏర్పాటు పై సమీక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయబోయే మెడికల్ కళాశాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనపై ఆదివారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సమీక్షించారు.వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభం కాబోతున్న వైద్య కళాశాల విద్యార్థుల కోసం తరగతి గదులు, వసతి గృహం, కార్యాలయం పరిపాలన విభాగం, తదితర సౌకర్యాల గురించి పట్టణంలోని పలు ప్రదేశాలను ఆయన సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి సందర్శించారు. ఎంసిహెచ్‌లోని పరిపాలనా భవన నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావు, డాక్టర్ సుగుణాకర్‌రాజు, జిల్లా వైద్యాధికారి మహేందర్, ఆర్డీఒ మధుమోహన్, మెడికల్ విభాగం ఇంజనీరింగ్ సిబ్బంది దేవేందర్, తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విహారయాత్ర

నవతెలంగాణ-బచ్చన్నపేట

చిర్ర సాయి రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాల దబ్బగుంటపల్లి విద్యార్థినీ, విద్యార్థుల విజ్ఞాన విహారయాత్రలో భాగంగా హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం, జంతు ప్రదర్శనశాల, పురాతన కట్టడాలైన చార్మినార్,మక్కా మసీద్, హైకోర్టు, సాలార్జంగ్ మ్యూజియంను సందర్శించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డా.కల్నల్ సి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి విజ్ఞాన విహార యాత్రల సందర్శన వల్ల మానసిక ఎదుగుదల చాలా ఉంటుందని అభిప్రాయపడ్డారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం గొట్టె కనకయ్య, రత్నం, రఘుమూర్తి, ప్రవీణ్, పద్మలు ఉన్నారు.



రజకుల రక్షణ చట్టం కోసం ఉద్యామించాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-జనగామ



రజకుల రక్షణ చట్టం కోసం ఉద్యమించాలని తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య పిలుపు నిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ నందు జరిగిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశంజిల్లా అధ్యక్షులు మైలరం వెంకటేశ్వర్లు అధ్యక్షత నిర్వహించారు.ఈ సమావేశానికి పైళ్ల ఆశయ్యముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల మందికిపైగా రజక వృత్తిదారులు ఉన్నారని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తీవ్రంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రజకుల పైన నేటికీ సమాజంలో పెత్తందారులచే కుల వివక్షత, సామాజిక అణిచివేత, దాడులు, దౌర్జన్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి నుండి రక్షణకై రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కులాల్లోనే అత్యంత వెనుకబడి ఉన్న రజక వృత్తిదారులను ఆదుకోవడానికి ప్రత్యేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి రూ:5లక్షల రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ దవాఖానాలు, పోలీస్ శాఖలో, ఖాళీగా ఉన్న ధోబి పోస్టులు భర్తీ చేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్ళు నిండిన వృత్తిదారులందరికీ వృద్ధాప్య పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడిరాజు నరేష్ మాట్లాడుతూ ఇల్లు లేని రజకులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రజక ఫెడరేషన్‌కు వెంటనే ప్రభుత్వం పాలకవర్గాలు నియమించి వృత్తిదారుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. రజకులకు ప్రత్యేక బీమా పథకం ఏర్పాటుకు ప్రభుత్వం పూనుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏదునూరి, మదర్ సహాయ కార్యదర్శి జ్యోతి ఉపేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.శోభ, పి.సారయ్య, గోపాల్, జనగామ జిల్లా నాయకులు ఏదునూరి గట్టేశం, భూమా రంగయ్య, లొంక మల్లేష్, కొలిపాక నరసింహ, దుర్గాప్రసాద్, నాయకులు చిట్యాల సమ్మయ్య,లోంకా ఐలయ్య, పున్నం శ్రీనివాస్, యామంకి రామగుండం మల్లేష్ జ్యోతి, యాదగిరి, శ్రీనివాస్, మినప్పురం ఎల్లయ్య,పెళ్లిమెల్ల వెంకటేశ్వర్లు, పొన్నశీను, పోలాస కొండలు, చల్లగురుల ఐలయ్య, మేడిపల్లి వెంకటేశ్వర్లు, ఉల్లెంగుల కృష్ణ, సత్యనారాయణ, పొన్న శ్రీను, పొన్న రమేష్, భుపోశెట్టి రాంబాబు, రఘు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నియంత పాలన విధానాలను వ్యతిరేకిద్దాం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



బీజేపీ నియంత విధానాలను వ్యతిరేకిద్దామని సీపీఐ(ఎం) చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ అన్నారు.ఆదివారం మండలంలోనిక్రిష్టాజి గూడెం గ్రామంలో జిల్లాలో నేడు జరిగే జనచైతన్య బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికను ఆవిష్కరించారు. రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాపితంగా 33 జిల్లాలను కవర్ చేస్తూ మూడు బృందాలు 'జనచైతన్య యాత్ర' పేరుతో బస్సుయాత్ర నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా మతోన్మాద బీజేపీ కార్పొరేట్, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టడానికి, రాష్ట్ర వ్యాపితంగా వామపక్షాల ప్రభావాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకెళ్ళాలనే సదుద్దేశంతో సాగుతున్న ఈ యాత్రకు ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతు ఇస్తున్నారని అన్నారు. బీజేపీ 8 ఏళ్ల పాలనలో దేశానికి, దేశ భవిష్యత్‌పై జరుగుతున్న దుర్మార్గాలను ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదం ఎంత ప్రమాదమో తెలియజెప్పాలనే యాత్ర ఉద్దేశ్యమన్నారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తికై, మట్టి మనుషులు తుపాకులై దొరల, జమీందారులను తరిమి, రజాకారులను గడగడలాడించిన నిజాం సర్కారునే గద్దె దింపిన, వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రగల ప్రాంతం తెలంగాణ అన్నారు. బందగీ చిందించిన రక్తం చిట్యాల ఐలమ్మ వీరత్వం, దొడ్డి కొమురయ్య తొలి అమరత్వం, 4వేల మంది రక్త తర్పణతో తడిసిన పోరాటాల తెలంగాణ గడ్డ చరిత్రను వక్రీకరించి అధికారం చేపట్టాలని బిజెపి కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ప్రజా సమస్యలను గాలికొదిలి కుల, మత ద్వేషాలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చకపోగా, ప్రజా ఆస్తుల్ని, బడా పారిశ్రామిక వేత్తలు మోడీ అప్పనంగా కట్టబెడుతూన్నారని విమర్శించారు. సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయంకై ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈనెల 29న హైదరాబాద్, ఇందిరాపార్క్‌లో ముగింపు బహిరంగసభకు లక్షలాది మంది తరలివచ్చి జయప్రదం చేయాలని, సభకు పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకులు సాదం పరమేష్, కమీటి సభ్యులు సాదం చంద్రయ్య, నారబోయిన బిక్షపతి, పోలు శ్రీను, సాదం రాజు, ఊరడి మల్లయ్య, సాదం బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని దోపిడీ దారులకు కట్టబెడుతున్న ప్రభుత్వాలు

ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య

నవతెలంగాణ-నర్సంపేట



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ వ్యవసాయాన్ని పెట్టుబడి దోపిడీ దారులకు అప్పగిస్తున్నాయని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ఆదివారం అఖిల భారత రైతు కూలి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఐదవ మహాసభలు నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ప్రారంభమయ్యాయి. ఈ మహాసభకు జిల్లాఅధ్యక్షులు ఆబర్ల రాజన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఐలయ్య మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పురుగు మందులు వాటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అజమాయిషి లేదన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని ప్రకటించి 8 సంవత్సరాలు అవుతున్న రైతుల అప్పులు మాత్రమే రెట్టింపు అయ్యాయని ఆయన విమర్శించారు. దేశ రైతాంగం ప్రతి సంవత్సరం రెండు లక్షల 65 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్నారన్నారు. ప్రతి సంవత్సరం 12 వేలకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించి నేటికీ అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు రోజు బ్యాంక్ అధికారుల వేధింపులు ఎక్కువ అవుతున్నాయని ఇప్పటికైనా ఏకకాలంలో మొత్తం రుణాన్ని మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల తుఫాను వల్ల రైతులు కోట్ల రూపాయలు నష్టం పోతే కేసీఆర్ నామమాత్రంగా రూ.10 వేలు ప్రకటించి చేతులు దులుపుకున్నాడని ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. పోడు భూములకు పట్టాలిస్తామని అట్టహాసంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కొద్దిమందికి అని నాలుకను మరలేసిందని విమర్శించారు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న హిందూ బ్రాహ్మణీయ దాడులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ మహాసభలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ సమాజంలో ఉండే కులమత అంతరాలకు వ్యతిరేకంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆ దిశగా సంఘం ప్రయాణించాలని ఆయన సూచించారు. ఈ సభలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ సంఘ నాయకులు రాచర్ల బాలరాజులు మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని మహాసభ ప్రతినిధులు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆబర్ల రాజన్న ప్రధాన కార్యదర్శిగా మొగిలి ప్రతాపరెడ్డి తోపాటు 11 మంది సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మహాసభకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మహాసభలో అరుణోదయ కళాకారులు అజయ్ బృందం విప్లవ గీతాలు ఆలపించారు. మహాసభల ప్రారంభానికి ముందు జిల్లా అధ్యక్షులు ఆబర్ల రాజన్న జెండా ఆవిష్కరించారు. మహాసభలో విప్లవ రైతాంగ ఉద్యమంలో రాష్ట్ర నాయకురాలుగా పనిచేసి ఇటీవలనే మరణించిన బేబక్కకు ఇతర అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ మహాసభలో జిల్లా నాయకులు జక్కుల తిరుపతి,గట్టి కృష్ణ,భోగి సారంగపాణి,బొమ్మడి సాంబయ్య, నరసింహారావులతోపాటు 80 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-ఐనవోలు



మండలంలోని నందనం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మండల, జిల్లా స్థాయి నాయకులు పార్టీ సమావేశంను ఆదివారం పాఠశాలలో ఆవరణంలో ఏర్పాటు చేశారు. అధికార పార్టీ సంస్కారాన్ని మరిచి మేము ఏం చేసినా నడుస్తుందని మమ్మల్ని శిక్షించే వారే లేరనే దురహంకారంతో పాఠశాల అంటే దేవాలయం లాంటిదని కనీస విజ్ఞతను కోల్పోయి నందనం ప్రభుత్వ పాఠశాలలో మీటింగ్ పెట్టిన జిల్లా మండల స్థాయి ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన మండల, గ్రామస్థాయి నాయకులు ప్రభుత్వ పాఠశాలలో మీటింగ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్క వ్యక్తి పైన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పాఠశాల అంటే ఒక దేవాలయంలా చూడాలని పాఠశాలలో ఏ పార్టీ వారు కూడా మీటింగులు సభలు సమావేశాలు నిర్వహిస్తే వారిపైన కఠినంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ సంబంధిత అధికారులను కోరారు.

వసతిగృహ విద్యార్థులకు మౌళిక వసతుల కరువు

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు తేజావత్ అభినాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు



ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ విద్యార్థులకు మౌలిక వసతులు లేక విద్యార్థులు దుర్భర పరిస్థితిలు ఎదుర్కొంటున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు తేజవత్ అభినాయక్ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని వసతి గృహాలను బీఎస్పీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఎస్సీ హాస్టల్ ను ఎమ్మార్వో ఆఫీస్‌కు, ఎస్టి హాస్టలును కస్తూర్బా గురుకుల పాఠశాలకు వాడుకుంటున్నారు. అద్దె భవనాల్లో ఇరుగు గదుల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వర్షం వస్తే ఒకపక్క బెడ్స్ అన్ని తడిసి ముద్దవుతున్నాయని విద్యార్థులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యం విషపురుగుల భయంతో విద్యార్థులు భయపడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం సొంత భవనాలు కేటాయించాలని లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆందోళన చేపట్టబోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు, అసెంబ్లీ నాయకులు జినక కృష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-సంగెం



పల్లారుగూడ గ్రామంలో 20 లక్షల రూపాయల విలువ గల ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్డు పనులను జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కక్కర్ల కుమార స్వామి, మండల రైతు బంధు కన్వీనర్ కందగట్ల నరహరి, మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం,ఉప సర్పంచ్ రఘు, సొసైటీ డైరెక్టర్స్ బొమ్మల రమేష్ ,బొమ్మల లక్ష్మిస్వామి,గ్రామపార్టీ అధ్యక్షుడు ఎండీ మొయినుద్దీన్, మాజీ సర్పంచ్ ఓదెల ఏల్లస్వామి, యువ నాయకులు పోడేటి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రాయపర్తి



కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్త అకాల మరణం చెందడంతో గ్రామ పార్టీ బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన సుధగాని రమేష్ గౌడ్ ఇటీవల మృతి చెందగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థికసహాయం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో ఉండే ప్రతి కార్యకర్తకు తాము ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. తమ మధ్య కలివిడిగా తిరిగే రమేష్ మరణం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై కూడా రమేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో రణధీర్, కొనుకటి రవీందర్, నారాయణ, కుమార్, నకిరెడ్డి రాజు, గిరుక విజేందర్, గుబ శ్రీను, కొనుకటి మహేందర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-కాశిబుగ్గ



సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో ఆదివారం కరీమాబాదులోని ఓ ఫంక్షన్ హాల్‌లో భవన నిర్మాణ కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈసందర్భంగా వికాస సమితి జిల్లా అధ్యక్షుడు పూర్ణచందర్ మాట్లాడుతూ కార్మికులు ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం వలన దీర్ఘకాలిక వ్యాధులను కనిపెట్టడానికి, ఉపాధి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. ఈసందర్భంగా కార్మికులకు బీపీ, షుగర్, ఈసీజీ, తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొండపల్లి సరస్వతి, నాయకులు గుంటోజు వేణు, ప్రవీణ్ గౌడ్, ముఖేష్ కుమార్, రవీందర్, హైమావతి, కావ్య, లావణ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని శ్రీనగర్ ఎమ్మెస్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని ఎంపీపీ కమల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. శ్రీనగర్ ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు మండలంలోని 1 క్లస్టర్ గ్రామాలు గుగులోత్ తండా, ఏనుగల్, చింత నెక్కొండ, బట్టు తండా, తూర్పుతండ, మాల్యతండా, శ్రీనగర్, మూడెత్తుల తండా, కొంకపాక, చౌటపల్లి, గోపనపల్లి, అనంతారం, సోమారం, గోరుగుట్ట తండా, జమాల్‌పురం, హట్యా తండా గ్రామాల ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయగలరను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామాల వారీగా అనుబంధ కమిటీలు, మహిళా కార్యకర్తలు, అనుబంధ కమిటీలు, బూత్ కమిటీలు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

నేడు కేసముద్రం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో పాలకమండలి ప్రమాణ స్వీకారం ఉంటుందని కమిటీ బాధ్యులు తెలిపారు. చైర్మన్‌గా నీలం సుహాసిని దుర్గేష్ , వైస్ చైర్మన్ రాంపల్లి రవితోపాటు 12 మంది సభ్యుల పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, రెడ్యా నాయక్, రాజ్యసభ సభ్యులు వద్ది రవిచంద్ర, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, తక్కెళ్ళపల్లి రవీందర్రావు, హాజరవుతున్నారని నూతన చైర్మన్ సుహాసిని దుర్గేష్ తెలిపారు.

హథ్ సే హథ్ జోడోయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-బయ్యారం



కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న హథ్ సే హథ్ జోడోయాత్రను విజయవంతం చేయాలని మాజీ మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్లమూడి సురేష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ గాంధీ భవన్ నుండి వైరాలో నిర్వహించే హథ్ సే హథ్ జోడయాత్రలో, అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనటానికి బయలు దేరిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్రావు ఠాక్రేని, కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరిని, హథ్ సే హథ్ జోడయాత్ర ఇంచార్జ్ రోహిత్ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిస్థితులను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తీగల వెంకటయ్య గౌడ్ , గంగావత్ రవి నాయక్, గోగినేని సీతారామయ్య, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1986-87 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులు ఆదివారం దేవరుప్పుల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. 36 సంవత్సరాలు గడిచిన సందర్భంగా తమ బాల్య స్మృతులు జ్ఞాపకాలను అనుభవాలను పంచుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతిని అభివృద్ధిని మెచ్చుకుంటూ పలువురికి సహాయ సహకారాలు అందించాలని అలాగే తమ గ్రూపులో ఉన్న అవసరమైన వారికి కావలసిన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.అపూర్వ కలయిక ఇలాగే కొనసాగాలని మిత్రులందరూ ఇలాగే కలిసి ఉండాలని కోరారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులు రామచంద్రయ్య, కొమురయ్య,నరసింహారెడ్డి, వీరారెడ్డి,ఈదునూరి కొండల్ రెడ్డి, శ్యామల మల్లారెడ్డి,జి రామ్ రెడ్డి బిల్లా యాదవరెడ్డిలను పూలదండలతో షీల్డ్ బహుకరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తమ కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోనేటి నరసయ్య, మొలుగూరి వెంకటేశ్వర్లు,షేక్ సలీం, సత్యనారాయణ,నల్ల వీరస్వామి, ఉప్పుల ఐలయ్య, ఆర్.నరసయ్య, తీగల వెంకన్న, వెంకట్ రెడ్డి, ఐలయ్య,వీరారెడ్డి,కాసర్ల పద్మజారెడ్డి, గోలి ప్రభుకుమారి,కే.వీ చారీ,బి వెంకటరెడ్డి,డి అనిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని రక్షించుకుందాం - దేశాన్ని కాపాడుదాం

వరంగల్ ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయండి



నవతెలంగాణ-సంగెం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేటీకరణలో భాగంగా బహుళ జాతి సంస్థలు కార్పొరేట్ గుత్తాది పత్యం పెట్టుబడులకు అమలుకు రైతు వ్యతిరేక విధానాలు అమలు చేయడానికి ఏ మాత్రం వెనకాడడం లేదని, ఈ విధానాలు వలన వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభం లోకినెట్టి వేయబడుతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రైతుసంఘం గీసుకొండ మండలం వంచనగిరి గ్రామంలో ఆదివారం అంగిరికరవి అధ్యక్షతన గ్రామ కమిటీ సమావేశం జరిగింది. 29 మార్చి రోజున తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సు ప్రచార కరపత్రాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా నేటికీ 75 శాతం మందికి ఉపాధినిస్తున్న మన వ్యవసాయం సంక్షోభంలో ఉన్నందున వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు మూసివేతతో కోట్లాదిమంది ఉద్యోగులు కార్మికులు పని కోల్పోయి బజారున పడ్డారన్నారు. కొత్త ఉద్యోగాలు అవకాశాలే రానందున నిరుద్యోగం తాండవిస్తూ యువత పెడదారి పడుతున్నారని అన్నారు. మార్చి 29 రోజున వరంగల్ అబ్బనికుంట రైతు భవనంలో జరిగే సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ప్రొఫెసర్ మరిగంటి యాదగిరి చారి పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు, కూలీలు యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మోకిడ పేరయ్య, వంచనగిరి గ్రామ సొసైటీ చైర్మన్ కొల్లూరు రవీందర్,గ్రామకమిటీ సభ్యులు రవి,మోహన్ రావు, నరసయ్య, రాజేశ్వరరావు, కుసుంబనరేష్, కుసుంబ భోజరాజు రాధాకృష్ణ, మూర్తల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

బడి పిలుస్తోంది కదలిరా..!

వజ్రోత్సవాల సన్నాహక సమావేశం



నవతెలంగాణ-సంగెం


జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సంగెం వజ్రోత్సవాలు నిర్వహించడానికి పాఠశాల ఆవరణంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సమావేశంలో మాట్లాడుతూ బడి పిలుస్తుంది... కదలిరా...! మా తల్లిదండ్రులు మా జీవితం కొరకు నిరంతరం శ్రమిస్తే... తల్లి లాంటి పాఠశాల, గురువులు మాఎదుగుదల జీవిత ఆశయం కొరకు భాగస్వాములయ్యారన్నారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను మరోసారి గుర్తు చేసుకోవడానికి 75 వార్షికోత్సవ వేడుక వేదిక అవుతుందన్నారు. త్వరలో నిర్వహించే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంగెం ప్లాటినం జూబ్లీ వేడుకలకు ప్రతి ఒక్కరూ సూచనలు సలహాలు కొరకు కార్యక్రమం పూర్వ విద్యార్థులు అందరూ తమ తమ సలహాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా అడహక్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంగెం ఖాతా ఏర్పాటు చేసి ముందు ప్రణాళికలు చేసి విజయవంతం చేయడానికి కృషి చేస్తామని పలువురు వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు కందగట్ల నరహరి, గూడ సుదర్శన్ రెడ్డి, గుండేటి బాబు, మెట్టుపల్లి మల్లయ్య, రాయపాటివెంకటేశ్వర్లు రావు, చిట్టిమల్ల రమేష్ బాబు, వేల్పుల కుమారస్వామి, గుల్లపల్లి ఉమేందర్ గౌడ్, కక్కర్ల శరత్ బాబుగౌడ్, గాయపు రాజిరెడ్డి, మునుకుంట్ల మోహన్, మునుకుంట్ల కోటేశ్వర్, కుంటపల్లి ఉమాశంకర్, పులి రాజశేఖర్ గౌడ్, బొజ్జ సురేశ్, గుండేటి లవ కుమార్, మాధవ రెడ్డి, గన్ను సంపత్, గుండేటి శ్యామ్ కుమార్, రమేష్, రవి, ఏలియా, కుమారస్వామి, సాంబయ్య వివిధ గ్రామాల నుంచి పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ


4

జనగామ, మహబూబాబాద్, వరంగల్

సోమవారం 27.03.2023







బద్ది పోచమ్మ వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలో బద్దీపోచమ్మ వార్షిక మహోత్సవం కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.గూడూరు ప్రాంతంలోని ప్రజలు ఆదివారం నిర్వహించిన బద్ది పోచమ్మ బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ ఏపూరి రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహక బాధ్యులు, వైస్ ఎంపీపీ ఆరవీరన్న మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణం 12వ వార్డులోని స్నేహనగర్‌లో 14వ ఆర్థిక సంఘం నిధులు నుండి 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, సీసీడ్రైన్ నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా. రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి.ఫరిద్, స్థానిక ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, గుండా రాజశేఖర్, నాయిని రంజిత్, సుధగాని మురళి, తదిరుతులు పాల్గొన్నారు.

కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిన్నగూడూరు

కష్టపడిన ప్రతి ఒక్కరికి బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ అన్నారు.అదివారం మండలంలో ఉగ్గంపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో మండల కేంద్రానికి చెందిన కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమాకం పొందిన పిల్లి శ్రీరాములు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, చెన్నయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కష్టపడి పని చేయాలని, అభివృద్ధి పనులను ప్రజల్లో తీసుకెళ్ళాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పలయ్య, ఉప సర్పంచ్ ఉపేందర్, రామచంద్రు, శివయ్య, శ్రీను, నరేందర్, లక్ష్మి నర్సయ్య, నాగరాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ కృషి



నవతెలంగాణ-మట్టేవాడ

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ కష్టపడుతుందని టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామకిషన్ అన్నారు. తెలంగాణ హియరింగ్ అండ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ పాల్గొని నూతన కమిటీని ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా పి.సంతోష్, కార్యదర్శిగా యు.కుమార క్రాంతి, కోశాధికారిగా సురేష్, సహాధ్యక్షులుగా కే.చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా ఎండి.బిలాల్, భూపాల్ రెడ్డి, సుమలత, సహాయ కార్యదర్శులుగా వి.మహేష్, ఆనందం బాల్ షో రెడ్డి, బుజ్జి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి రాజు కార్యవర్గ సభ్యులు కిరణ్ కుమార్ నవీన్, నాగరాజు, రణధీర్ సునీతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హియరింగ్ అండ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ యొక్క సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, సంఘ సభ్యులు సంఘ నియమ నిబంధనలు లోబడి పని చేస్తూ, సంఘ బలోపేతానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ సమావేశంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి సదానందం, ఉపాధ్యక్షులు గద్దల రాజు, జిల్లా నాయకులు మురళి యాదవ్, హ్యాండీక్యాప్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్. రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్, మహేష్‌లు పాల్గొన్నారు.

నేడు మండల సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-లింగాలగణపురం

నేడు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ చిట్ల జయ శ్రీ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో మల్లికార్జున్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల ప్రాదేశిక సభ్యులు సర్పంచులు విధిగా హాజరుకావాలని కోరారు.మండల స్థాయి అధికారులు సకాలంలో సంబంధించిన రికార్డులతో హాజరుకావాలని కోరారు.

విభజన చట్టంలోని హామీలను....

కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రం విడిపోయే సమయంలో తెలంగాణకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో విభజన చట్టాల అమలుకై నిర్వహిస్తున్న ప్రజా పోరు యాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని బిక్షపతి డిమాండ్ చేశారు. ఈయాత్ర 27 సోమవారం నాడు సాయంత్రం ఐదు గంటలకు తొరూరు పట్టణానికి చేరుకుంటుందని, ఈ జాతకు పార్టీ శ్రేణులు, ఏఐటీయూసీ కార్యకర్తలు, రైతు సంఘాల నాయకులు, విభజన చట్టాలను అమలు చేయాలనుకునే ప్రతిపౌరుడు జాతకు స్వాగతంపలికి ఈ ప్రజా పోరు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ యాత్రకు నాయకత్వం వహిస్తున్న కామ్రేడ్ తక్కిళ్ళపల్లి శ్రీనివాసరావుకి ఘన స్వాగతం పలకాలని కోరారు. ఈజాతాలో దాదాపు 200 మంది సీపీఐ శ్రేణులు, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ గోడ ప్రతి ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వీరన్న, సివిల్ సప్లై కార్మికులు సైదులు, మండల కార్యవర్గ సభ్యుడు మంగళంపల్లి మల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-చిన్నగూడూరు

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యే యమని బీఆర్ఎస్ మండల నాయకు లు మూల మురళీధర్ రెడ్డి, సర్పంచ్ సలీమ గంగన్న అన్నారు. అదివారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో నూతనంగా డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేసిన కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సహకారంతో నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మమతా శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు ఐలయ్య, కృష్ణ వెంకటేశ్వర్లు రెడ్డి, మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతు మిత్ర సంఘ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని రైతు వేదికలో చూడి లింగారెడ్డి అధ్యక్షతన రైతు మిత్ర సంఘ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన కమిటీ అధ్యక్షుడు ఎండి గులాం బాబా తెలిపారు. ఈ సందర్భంగా సంఘం 18 వ వార్షిక సమావేశంలో భాగంగా కమిటీని ఎన్నుకున్నట్లు, అధ్యక్షులుగా ఎండి గులాంబాబా, ఉపాధ్యక్షుడిగా ఎడ్ల బిక్షం రెడ్డి, డైరెక్టర్లుగా దేవినేని శ్రీను, మండలపు శ్రీను. దేవులపెల్లి నర్సింహారావును ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశం మల్యాల పోశెట్టి, వల్లెపు శ్రీను, వీరాస్వామి, వాసుదేవరెడ్డి, సభ్యులు సత్తిరెడ్డి, వెంకటరెడ్డి, తక్కళ్లపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నర్సంపేట

డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరామ్ పూలే, జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని వివిధ సంఘాల నాయకులు కోరారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఆదివారం సభా అధ్యక్షులుగా మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గుంటి వీర ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన దళిత, ప్రజాసంఘాల సమావేశంలో.డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు దళితరత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జి కోకన్వీనర్ దళిత ప్రజా సంఘాల జేఏసీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్. ఏప్రిల్ 12న మహాత్మ జ్యోతిరావు పూలే. ఏప్రిల్ 14న భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు.కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు అందే రవి డిపిఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్, తడుగుల విజయ్ మాదిగ మహజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గం కోకన్వీనర్ దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్. గంజి లక్ష్మీనారాయణ, గుంటి రవి, టీచర్ రిటైర్డ్ టీచర్ శ్రీహరి గద్దె ఎల్లయ్య, మాదాసి బాబు, గుండేటి వీరేశం, వేల్పుగొండ రాజు, అక్బర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు పోరాటంలో వివోఏలు కలిసి రావాలి

ఆన్లైన్ పనులు బంద్, నిరవధిక సమ్మెకు సిద్దం కండి - సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపు



నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో గ్రామ స్థాయిలో పనిచేస్తున్న ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని జరుగుతున్న దశలవారి పోరాటంలో జిల్లాలోని ఐకెపి వివోఏలు అందరూ కలిసి రావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. ఆదివారం సీఐటీయూ ఆఫీసులో వెలిశాల సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఐకేపీ వివోఏ జిల్లా స్ట్రగుల్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ గత 19 సంవత్సరాలుగా మహిళలను స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేర్పించి, లోన్లు ఇప్పించి, రికవరీలు చేయిస్తూ ఆర్థిక, సామాజిక చైతన్యం పెంపొందించడంతో పాటు ప్రభుత్వం చేపట్టే అనేక పథకాలను ప్రజలకు చేరవేయటంలో విఓఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అతి తక్కువ వేతనంతో పనిచేస్తూ 17,606 మంది వివోఏలు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ సిబ్బందికి వేతనలు పెంచడం సంతోషకరమైనప్పటికి వివోఏలను విస్మరించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, వివోఏల వ్యక్తిగత ఖాతాలోనే వేతనాలు జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మూడు రోజులపాటు టోకెన్ సమ్మె నిర్వహించిన ప్రభుత్వంలో ఏమాత్రం కదలిక లేనందున ఏప్రిల్ 2 వరకు ఆన్లైన్ పనులు బంద్ చేస్తున్నామని తెలిపారు. ఈలోపు ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మె చేయక తప్పదని ఆయన హెచ్చరించారు. వివోఎల ఆత్మగౌరవ పోరాటంలో జిల్లాలోని ఐకెపి వివోఏలందరూ కలిసి రావాలని ఆయన కోరారు. అనంతరం ఐకేపీ వివోఏ స్ట్రగుల్ కమిటీ జిల్లా కన్వీనర్‌గా చింతా మౌనిక, కో-కన్వీనర్లుగా నానబాల పురుషోత్తం, నీలం కృష్ణవేణిలు ఎన్నికైనారు. ఈ సమావేశంలో స్ట్రగుల్ కమిటీ సభ్యులు శ్రీలత, లలిత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలను అడ్డుకుందాం



నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిజాన్ని రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను ప్రగతిశీల శక్తులంతా ఐక్యంగా అడ్డుకోవాలని పిడిఎస్‌యు పూర్వ విద్యార్థుల రాష్ట్ర నిర్వహణ కమిటీ కన్వీనర్ ఆర్.గురువారెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఫోర్ట్ రోడ్డులో గల అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ (అమరవీరుల నగర్)లో పిడిఎస్‌యు పూర్వ రాష్ట్ర నేతలు బండి కోటేశ్వరరావు, తీగల జీవన్, సంగోజు రవిల అధ్యక్షతన పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మేళనం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.గురువారెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పాలన దేశ లౌకిక వ్యవస్థను ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసేలా కొనసాగుతున్నదని, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్, విహెచ్‌పి లాంటి మతోన్మాద సంస్థలను పెంచి పోషిస్తూ దేశాన్ని మతోన్మాద ఫాసిజాసుడి గుండం వైపు తీసుకెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బిజెపి తమ రాజకీయ అధికార పీఠం కోసం ప్రజలల్లో కుల, మత, మూఢత్వ భావజాల విద్వేషాలను రెచ్చగొడుతున్నదని అన్నారు.రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను, ప్రజాస్వామిక వాదులను, విప్లవ భావజాలం కలిగిన వారిపట్ల నిరంకుశ విధానాలను అనుసరిస్తూ,అక్రమ నిర్బంధాలకు, అరెస్టులకు కేసులకు పాల్పడుతున్నారని ఆక్షేపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా లౌకిక,ప్రజాస్వామిక భావజాలం కలిగిన శక్తులు ఐక్యమై ప్రగతిశీల ఉద్యమాల్లో క్రియాశీలక భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పిడిఎస్‌యు. మొదటితరంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పని చేసిన పూర్వ విద్యార్థి నాయకులు నలిగంటి చంద్రమౌళి, స్వామి, కొత్తపల్లి రవి, సాగర్, ముంజాల బిక్షపతి, గద్దల డానియల్, బెల్లంకొండ రమేష్, పాల్, మల్లన్న, ముల్కా రవి, పి. శ్రీనివాస్, ఎం.డి యాకూబ్, ల్యాదల్ల రాజు, పరికిరత్నం పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

సీఎం కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, గ్రామీణ అభివృద్ధి కమిషన్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకట నారాయణ గౌడ్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని ఖానాపురం, జీకే తండాల్లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళపల్లి శ్రీనివాస్, వెంకటనారాయణ గౌడ్‌లు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం నిబద్ధత కలిగిన లక్షలాది కార్యకర్తల అసమాన కృషితో అపురూప విజయాలు సాధించి రెండు సార్లు తెలంగాణలో బీఆర్ఎస్ అధికార పగ్గాలు చేపట్టిందన్నారు. ఉద్యమ వీరులుగా ఆనాడు.. నవ నిర్మాణయోధులుగా ఈనాడు పట్టుదల.. అంకిత భావంతో పనిచేస్తూ అపూర్వ విజయాలు సాధించిపెట్టింది బీఆర్ఎస్ కార్యకర్తలేనని తెలిపారు. 21 ఏండ్ల ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను.. ఆటుపోట్లను తట్టుకొని మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతూ గమ్యాలను ముద్దాడిన గట్టి సిపాయి బీఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం. అడిగినవీ.. అడగనవీ.. చెప్పినవీ.. చెప్పనవీ ఎన్నో పనులు చేస్తూ.. అందరి బంధువుగా నిలిచిందని, ఏ వర్గాన్నీ చిన్నబుచ్చలేదని, ఏ ఒక్కరినీ విస్మరించలేదన్నారు. తెలంగాణ సమాజానికి పొత్తుల సద్దిమూట బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. సంపదను పెంచుతూ.. ప్రజలకు పంచుతూ భారతదేశాన్ని సాకే ఐదారు రాష్ట్రాల్లో ఒకటిగా అవతరించి ఉజ్వలంగా వెలుగొందుతున్నది తెలంగాణ అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమల్లో లేవని, ఈ పథకాలపై అన్ని ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ఈనెల 28న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మాపురం, జీకే తండా, ఖానాపురం సర్పంచులు కడెం యాకయ్య, అచ్చమ్మ సోమ్లా నాయక్, ఉమారాణి సోమయ్య, పార్టీ ఇన్చార్జి దొంగరి శంకర్, వీరేషం, ముద్దం వీరారెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

వైద్య ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కత్తి జనార్ధన్



నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు పలు సమస్యలతో సతమతం అవుతున్నారని, వైద్య ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని వైద్య ఆరోగ్యశాఖ ఐక్య సంఘాల రాష్ట్ర నాయకుడు కత్తి జనార్ధన్ అన్నారు. వరంగల్ హనుమకొండ వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కాన్ఫరెన్స్ హల్‌లో సెంట్రల్ కోర్ కమిటీ నాయకులు బత్తిని సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ హనుమకొండ జిల్లాల 17 మందితో స్టీరింగ్ కమిటీని ఎన్నుకున్నారు.వరంగల్ హనుమకొండ జిల్లాల తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్ అసోసియేషన్ నూతన కమిటీలని ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కరోనా టైంలో ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన ఘనత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి దక్కుతుందని కుటుంబ పరంగా ఎంత ఇబ్బంది ఉన్న ప్రజలకు సేవ చేసే విషయంలో వైద్య సిబ్బంది వెనక్కు తగ్గరని అన్నారు. పని ఒత్తిడితో సతమతం అవుతున్న మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వైద్య ఆరోగ్యశాఖ అన్ని క్యాడర్స్ ఉద్యోగులు రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచాలని అన్నారు. 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ప్రమోషన్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని కాంట్రాక్టు ఫార్మర్స్ టెక్నీషియన్స్ హెల్త్ అసిస్టెంట్ అప్తల్మిక్ ఆఫీసర్స్, రేడియో గ్రాఫర్స్ కి ఎటువంటి పరీక్ష పెట్టకుండా పర్మినెంట్ చేయాలని అన్నారు. 317 జీవో ప్రకారం ఇతర జిల్లాలకు పంపించిన అన్ని రకాల క్యాడర్లను సొంత జిల్లాలోకి తీసుకోవాలన్నారు.అన్ని క్యాడర్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పెండింగ్ డిఏలు చెల్లించాలని, ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో సేవలు అందించాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ.గోపాలరావు. కమల్బందు నాయక్, తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూర్ణచంద్ర, కార్యదర్శి ప్రవీణ్ ఐక్యవేదిక సెంట్రల్ కోర్ కమిటీ నాయకులు నెహ్రూచంద్, రాష్ట్ర మహిళ అసోసియేషన్ అధ్యక్షులు రొక్కం దేవిక ,ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, దేవేంద్ర, రాజ్ కుమార్, కమిటీ నాయకులు రాజయ్య రామ రాజేష్ కన్నా, నూతనంగా ఎన్నికైన వరంగల్, హనుమకొండ జిల్లాల నూతన కమిటీ నాయకులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాలు పోరాటాలకు సిద్ధం కావాలి



నవతెలంగాణ-మట్టెవాడ

కార్మిక చట్టాలనుపెట్టుబడిదారి,కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చుతూ, సంపదను సృష్టించే కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల పై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ పిలుపు నిచ్చారు. వరంగల్ ఖిలావరంగల్‌లో నిర్వహించిన భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జిల్లా మహాసభలకు కడారి భోగేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై మొదట మహాసభలు జెండాను ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన 9 మందితో ప్రమాణం స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'మేకిన్ ఇండియా' పేరిట భారత కార్మిక రంగాన్ని మోసగించిన ప్రభుత్వం జాతీయ సంపదలను కార్పొరేట్ల పేరు చేసి, జాతీయ కార్మిక వర్గం యొక్క హక్కులున్నంటినీ హరించి వేసిందని అన్నారు. కార్పొరేట్ వర్గాల సంపదను పెంచేందుకు ఇప్పటికే కార్మికులు సాధించుకున్న 44 కార్మిక హక్కుల చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్మికరంగాన్ని వెట్టి బానిసలుగా మార్చిందని అన్నారు. అడవుల్లో విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ పరం చేసేందుకు అడవుల నుండి గిరిజనులను తరిమికొట్టే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు. కేంద్రంతో విభేదించినట్టు నటించే పలు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం చేస్తున్న పలు కార్మిక వ్యతిరేక చట్టాలకు మద్దతు పలుకుతూ వారి పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. సంఘటిత రంగం, అసంఘటిత రంగాల్లో కార్మిక వర్గం ఈ ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు తిప్పికొట్టేందుకు జరిగే పోరాటాల్లో ముందుండాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టి.యు) చేస్తున్న నిఖార్సైన పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.మహాసభలకు అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మాట్లాడుతూ ఇటుక బట్టీ, బీడీ, తునికాకు, భవననిర్మాణ, ప్రింటింగ్ బైండింగ్, హమాలీ కార్మిక సంఘాలన్నింటినీ మరింత బలోపేతం చేసి ఐక్యపోరాటాల ద్వారా కార్మిక వర్గ హక్కుల సాధనకు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టి.యు.) మరింత నిర్మాణాత్మక పోరాటాలను ముమ్ముందుకు తీసుకు వెళ్ళుతుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎఫ్ నాయకులు జిల్లా అజయ్ బాబు, భీమళ్ళ సారయ్య, ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధానకార్యదర్శి నున్నా అప్పారావు,టిపిటిఎఫ్ నాయకులు అజయ్ బాబులు పాల్గొన్నారు.

ఘనంగా పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రవీందర్ చిత్ర పటానికి పూలమాలలు వేసిన విమలక్క

నవతెలంగాణ-సంగెం

పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.నగరంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సమ్మేళనంలో కామ్రేడ్ తీగల రవీందర్ గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి అరుణోదయ సాంస్కృతిక ఉమ్మడి రాష్ట్ర కన్వీనర్ విమలక్క, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తీగల రవీందర్ విద్యార్థి దశలోనే పిడిఎస్‌యు విద్యార్థి సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారని,అనంతరం జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా, సిపిఐ (ఎంఎల్)జనశక్తి నగర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ,సంగెం మండలం చింతలపల్లి గ్రామ ప్రజల ఆదరాభిమానాలతో సర్పంచ్‌గా గెలుపొందిన నాయకుడు కామ్రేడ్ తీగల రవీందర్ అని కొనియాడారు. విద్యార్థి దశలోనే విద్యారంగం పై, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్నో ఉద్యమాలు చేసిన నాయకుడని, విద్యార్థి సంఘంలో, రైతు కూలీ సంఘం, జనశక్తి పార్టీలో చురుకైన నాయకునిగా సేవలందించిన మహనీయుడు కొనియాడారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు గురువారెడ్డి, ఎస్.రవి, బండి కోటేశ్వర్, బెల్లం కొండరమేష్,వరంగల్,ములుగు,భూపాల్‌పల్లి, మహబుబాబాద్ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలే... పరమావధి : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

ప్రజా అవసరాలనే పరమావధిగా స్వీకరించి సమృద్ధిగా ప్రతి అవసరాన్ని తీర్చినప్పుడే మానసిక సంతృప్తి దొరుకుతుందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మైలారం గ్రామానికి పెద్దమ్మ గుడి, ముదిరాజ్ కమిటీ హాల్, తిరుమలాయపల్లి గ్రామానికి రెడ్డి కమిటీ హాల్ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయగా ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆదివారం మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో అధిక నిధులు విడుదల చేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నాడని కొనియాడారు. గతంలో గ్రామాలు జీవత్సవంలా ఉండేవని టిఆర్ఎస్ (బిఆర్ఎస్) హయాంలో తీరు మారిందని ప్రతి గ్రామం విరబూసిన సింగిడిలా రూపాంతరం చెందాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి గ్రామగ్రామంతో పాటు గడపగడపకు చేరుతుందని తెలిపారు. ప్రజల అండదండలు ఎప్పుడు కేసీఆర్ నాయకత్వంపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలారం సర్పంచ్ లేతాకుల సుమతి యాదవ రెడ్డి,తిరుమలాయపల్లి సర్పంచ్ అనంత ప్రసాద్, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, ఉప సర్పంచ్ బాద సారయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ గబ్బెట యాకయ్య, గూడెల్లి వెంకన్న, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని కుమార్, ముదిరాజ్ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్డ్ తెగల సంఘం మండల అధ్యక్షుడుగా మంగిలాల్



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ షెడ్యూల్డ్ తెగల సంఘం మండల అధ్యక్షుడు గా మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన మాళోత్ మంగిలాల్‌ను ఎంపిక చేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నూనావత్ దేవదాస్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంగిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎజన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన గిరిజనులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇంటి స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎజన్సీలో బ్యాగ్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని,జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో గిరిజన బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ తెగలజాతి హక్కుల పరిరక్షణకు గిరిజనులను సమీకరించి ఉద్యమాలు చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. తనపైనమ్మకం ఉంచి సంఘం మండల అధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రహరీ గోడ నిర్మాణంకు నిధులు మంజూరుకు హామీ



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులుఅలుగుబెల్లి నర్సిరెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల క్రింద 10 లక్షలు రూపాయలు మంజూరుకు హమి ఇచ్చినట్లు ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ రూపస్ గోవిందరావు తెలిపారు.ఆదివారం ఖమ్మంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్‌రఘు బాబు ఆధ్వర్యంలో కలిసి ప్రహరీ గోడ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా ఉందని సమస్యను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల క్రింద పది లక్షలు రూపాయలు మంజూరు చేస్తున్నట్లు త్వరలోనే దీనికి సంబంధించిన నిధులను జిల్లా కలెక్టర్ ద్వారా పంపిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో అధ్యాపకులు కోప్పిశెట్టి సురేష్, నాగేశ్వరరావు, ప్రసాద్, సుజాత ఉన్నారు.

అంతిమయాత్రలో తండ్రి పార్థివ దేహాన్ని మోసిన కూతుళ్ళు

తలకొరివి పెట్టిన ఆడపిల్లలు - పలువురు కంట తడి



నవతెలంగాణ-గార్ల

అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన ఓ తండ్రి అంతిమ యాత్రలో తండ్రి పార్థీవ దేహాన్ని మోస్తూ పలువురిని కంట తడి పెట్టించిన సంఘటన మండలంలో జరిగింది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పుల్లూరు పంచాయతీ సూర్య తండాకు చెందిన భూక్య శ్రీను(45) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. శ్రీనుకు కుమారులు లేక పోవడంతో ఆశ, ఉషాలు ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. తండ్రి పార్థివ దేహాన్ని అంతిమ యాత్రకు తరలిస్తున్న క్రమంలో కూతుళ్ళు తండ్రి పాడెను మోస్తూ, తలకొరివి పెడుతూ కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ విలపిస్తున్న తీరును చూసిన గ్రామస్థులు, బంధువులను కంటతడి పెట్టించాయి.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్యపురం గ్రామ అధ్యక్షుడు ముత్యం సుధాకర్ గారి తండ్రి మృతి చెందగా మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డిలు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి, సర్పంచిల పూర్వ అధ్యక్షులు ముక్కా లక్ష్మణరావు, కటార్ సింగ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో బలిజ హన్మంతు ఇటీవల మరణించగా ఆదివారం వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మారపాక రాములు, ఎండీ నజీర్, గునిగంటి పర్శరాములు, పాలకుర్తి నాగరాజు, బలిజ రాజు, కారోబార్ ఎండీ సలీం, రచ్చ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వృద్ధుడు మృతి



నవతెలంగాణ - కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో గుడ్ల వెంకన్న(53) రైతు మానసిక స్థితి సరిగా లేక ఆదివారం సాయంత్రం ఉరివేసుకొని చనిపోయినట్లు కేసముద్రం ఎస్సై రమేష్ బాబు తెలిపారు. మృతునికి భార్య నరసమ్మ, ఇద్దరు కుమారులు అర్జున్, కరుణాకర్ ఉన్నారు.

కరెంట్ షాక్‌తో వృద్ధుడు మృతి



నవతెలంగాణ - కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం బేరువాడ గ్రామానికి చెందిన జూకంటి గట్టుమల్లు (51) రోజువారిలాగా ఆదివారం రోజు వ్యవసాయ పనుల కోసం ఉదయం 7 గంటల ప్రాంతంలో వ్యవసాయ పనుల కోసం వెళ్లారు. బావి వద్ద విద్యుత్ మోటార్ స్విచ్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. మృతునికి ఇద్దరు కుమారులు భార్య ఉంది.



అభివృద్ధిలో దూసుకుపోతున్న అంబటిపల్లి

ఉత్తమ గ్రామ పంచాయతీగా రెండు మార్లు ఎంపిక

నేడు 3 మండల జాతీయ అవార్డులు కైవసం

సర్పంచ్, కార్యదర్శి సేవలు చిరస్మరణీయం

సర్పంచ్ విలాసరావుకు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తోంది. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా గ్రామ సర్పంచ్ విలాసరావు తనదైన శైలిలో ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తానున్నారు. పారిశుద్ధ్యం, నీటి సరఫరా, పల్లె ప్రకతి వనాలు. రోడ్లు. స్మశానవాటికలు. ఇలా అనేక పనులను చేస్తూ ముందుకు వెళ్తున్నారు. బడి నుంచి గుడి వరకు ఇలా అనేక మౌలిక సదుపాయాలు కల్పించడంలో అతని కృషి ఎంతగానో ఉంది. ఫలితంగానే ఉత్తమ గ్రామపంచాయతీగా రెండుసార్లు ఎంపిక కావడం జరిగింది. దాంతోపాటు నేడు మండల స్థాయిలో మండల జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీగా మూడు విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకుంది. ఇలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు క్రీడారంగంలో ప్రతిభను సాధించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మన్నాలనే కాకుండా అధికారుల ప్రశంసలు సర్పంచ్ దక్కించుకున్నారు. గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి సతీష్‌ను అమరేశ్వర అయ్యప్ప దేవాలయ ట్రస్ట్, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఆవరణలో సన్మానించారు. అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ వారు గ్రామ యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఏప్రిల్ 5వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం కరపత్ర ప్రచారం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కరపత్రాల ప్రచారం కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సౌరం మొగిలి, చిట్యాల కిషోర్, సదానందం, ప్రతాప్, ప్రశాంత్, శ్రీనివాస్, కోటి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం మూణ్నాళ్ల ముచ్చటేనా ?

నాసిరకం మెటీరియల్ వాడుతున్న వైనం

ఏజెన్సీలో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం

కన్నెత్తి చూడని క్వాలిటీ కంట్రోల్ అధికారులు

నవతెలంగాణ-వాజేడు

ప్రజల ప్రయాణ మార్గాన్ని సురక్షితమార్గంగా మలుస్తూ చిన్న వాహనాలతో పాటు భారీ నుండి అతి భారీ వాహనాల రాకపోకలకు వాటి బరువును తట్టుకొని దశాబ్దాల కాలం పాటు ధృఢంగా నిలవాల్సిన బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలిస్తున్నారు. గుత్తేదారులు ఇష్టారాజ్యాంగ నాసిరకం, తక్కువ మోతాదు ఉన్న 8ఎంఎం ఐరన్, చిప్స్ సిమెంట్ వాడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రజా ధనం కోట్ల రూపాయలు కొల్లగొట్టేందుకు కాంట్రాక్టర్లు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలొస్తున్నాయి.

ఏజెన్సీలో వాజేడు మండలంలో నూతన రహదారి నిర్మాణానికి గుమ్మడిదొడ్డి నుండి వాజేడు మీదుగా ఏడ్చెర్లపల్లి వరకు రహదారి పనులు చేపట్టారు. రోడ్డు నిర్మాణ మధ్యలో ఉన్న వాగులపై గుమ్మడిదొడ్డి నుండి వాజేడు, పూసూరు నుండి బొమ్మనపల్లి మధ్యలో వాగులపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టేందుకు రూ.3.50కోట్ల తో నిర్మాణ పనుల టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అధికారుల అండదండలతో నాసిరకం పనులు చేపడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నాసిరకమైన



పనులు చేపట్టినా ఆర్అండ్‌బి, క్వాలిటి కంట్రోల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడం అనుమానాలకు తావిస్తోంది. ముడుపుల మత్తులో కాంట్రాక్టర్ కు అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మండల కేంద్ర శివార్లలో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులలో నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తున్నా అటువైపు ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీలు కన్నెత్తి చూడట్లేదని పలువురు పేర్కొంటున్నారు. వాజేడు మండల భవిష్యత్తు తరాల ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి వుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా అధికారులు బ్రిడ్జి నిర్మాణ పనులను పర్యవేక్షించి పనుల్లో నాణ్యత పాటించేలా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అధికారులు చర్యలు తీసుకోవాలి



ఏండ్ల మండల ప్రజల డిమాండ్ మేరకు ప్రభుత్వం స్పందించి ప్రజల ప్రయాణ సౌకర్యార్థం రహదారి, బ్రిడ్జిల నిర్మాణానికి విడుదల చేసిన నిధులను కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకం పనులతో కోట్ల రూపాయలు దోచుకొవాలని చూస్తున్నారు. అధికారులు స్పందించి నాణ్యతతో బ్రిడ్జి నిర్మాణం చేసేలా చర్యలు తీసుకొని ప్రజల డిమాండ్ను నెరవేర్చాలి.

-కొప్పుల రఘుపతి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి



ముకునూర్ జీపీకి అవార్డులు

నవతెలంగాణ-మహదేవపూర్

దీన్ దయల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలలో జిల్లాస్థాయిలో 2 కేటగిరీలో పలిమెల మండలం ముకునూర్ గ్రామ పంచాయతీ ప్రథమ బహుమతులు(అవార్డ్స్) పొందడం జరిగింది. సర్పంచ్ ఆలం సత్యనారాయణ మరియు కార్యదర్శి వినయ్ క్రిష్టా రావు గార్లు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా గ మరియు అదనపు కలెక్టర్ దివాకర భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి , జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని జడ్పీ సీఈఓ రఘువరన్ డిపిఓ ఆశాలత , డిఎల్ పి ఓ సుధీర్ కుమార్ ఎంపీడీఓ చల్ల ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డ్స్ అందుకున్నారు. సభ కు హాజరు అయిన ప్రతీ ఒక్కరికీ, సహకరించిన ప్రజలందరికీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

లీకేజీ షరా మామూలే..!

నవతెలంగాణ - శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గహ మూలమలుపు వద్ద మిషన్ భగీరథ పైపులైను తరచూ లీకేజీ కావడంతో షరా మామూలే అన్న చందంగా మారింది. ఆ ప్రదేశంలో పైపులైను జాయింట్ వద్ద లీకేజీ కావడంతో ఇప్పటికే 20 సార్లకు పైగా మరమ్మత్తు పనులు చేశారు. ఆదివారం లీకేజీ ఏర్పడి నీటితో నిండిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి భగీరథ పైప్లైన్ లీకేజీ మరమ్మత్తు మరొకసారి లీకేజీ రాకుండా చేపట్టి త్రాగునీరు వధా కాకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.



సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన ముదిరాజ్ సంఘం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ మండల పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ బండారి కుమార్ ను ఆత్మకూర్ మత్స్యశాఖ చైర్మన్ బయ్యా తిరుపతి ఆధ్వర్యంలో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలతో, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. సిఐ కుమార్ వారితో మాట్లాడుతూ శాంతి భద్రతలకు సహకారం అందించాలని కోరగా పోలీస్ వారు చేపట్టే కార్యక్రమాలకు, శాంతిభద్రతలకు సహకరిస్తామని అన్నారు. సీఐ ని కలిసిన వారిలో కాంగ్రెస్ మండల నాయకులు ఉడత మహేందర్, పార్టీ గ్రామ అధ్యక్షులు బయ్యా కుమారస్వామి, మత్స్యశాఖ డైరెక్టర్ గుండెబోయిన శ్యామ్,నరేష్ ,సంఘం ప్రధాన కార్యదర్శి కుక్కల రఘు, తదితరులు ఉన్నారు.



ఉత్తమ సేవలకు జాతీయ పురస్కారం

నవతెలంగాణ-మహదేవపూర్

ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు 2021-22 స్వాతంత్ర్య భారత్ 75వ వజ్రోత్సవాల సందర్భంగా పంచాయతీరాజ్ స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన గ్రామ పంచాయతీలకు జాతీయ పురస్కారాలు అందజేయడం జరుగుతుంది. మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామ పంచాయతీకి దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ జాతీయ పురస్కారం లభించింది. ఆదివారం సర్పంచ్ సురేందర్ జాడి, గ్రామ కార్యదర్శి మంజురోద్దీన్ ఖాన్‌ను అభినందించారు. శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రం,మెమెంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రఘువరణ్‌తోపాటు, ఎంపీపీ రానిబాయి రామారావు, జడ్పీటీసీ గుడాల అరుణ, కాళేశ్వరం ఎంపీటీసీ మమత, అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, మండల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని నేరేడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-02 పదో తరగతి బ్యాచ్ 73మంది విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. 22 ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలనునెమరు వేసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు సర్వేశం, ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, పాషాను శాలువాలు మెమొంటోలతో సత్కరించారు. బొమ్మన రాజు, ఆకుతోట రాజు, మల్లేష్, గువ్వ రాజు, రాణి, రహీం, మున్నిస, అనిత తదితరులు పాల్గొన్నారు.

మహిళ సాధికారతే లక్ష్యం : బీజేపీ

నవతెలంగాణ- ములుగు

మహిళా సాధికారతే లక్ష్యమని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కష్ణవేణి నాయక్, మహిళా మోర్చా జిల్లా ఇంచార్జ్ గార్లపాటి మంజుల రెడ్డి అన్నారు. బీజేపీ మహిళా మోర్చా ములుగు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్గంలో, అన్ని ప్రభుత్వ రంగాలలో మహిళలకు పెద్దపీట వేస్తూ వారి అభివద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చుకోవడం కోసమే ఎమ్మెల్సీ కవిత మహిళా రిజర్వేషన్ బిల్లు పై అనవసరపు రాజకీయం చేస్తుందన్నారు. భారతీయ జనతా మహిళా మోర్చా తెలంగాణ ప్రవాస్ యోజన లో భాగంగా ఏప్రిల్ ఒకటి రెండవ తారీఖున తెలంగాణలోని అన్ని నియోజకవర్గాలలో జాతీయస్థాయి మహిళా నేతలు పర్యటనలు చేస్తారని అన్నారు. ములుగు నియోజకవర్గంలో రెండు రోజుల విస్తత పర్యటనకు సంబంధించి కార్యకర్తలకు వీరు దిశ నిర్దేశం చేశారు. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు గుమ్మడేల్లి స్వాతి,ఈక మహాలక్ష్మి,దుర్గ సమ్మక్క,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఎన్నిండ్ల సంధ్య,అంతిరెడ్డి రమాదేవి, గంగ, స్వప్న, సంగీత, సావిత్రి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్, కార్యదర్శికి ప్రశంస

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం పలుగుల గ్రామపంచాయతీ స్థాయిలో సామాజిక భద్రత, మహిళా స్నేహపూర్వక రెండు అంశాలపై జిల్లా స్థాయిలో ఎంపిక అయింది. జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, భూపాలపల్లి ఎమ్మెల్యే, జడ్పీ చైర్మెన్ చేతుల మీదుగా సర్పంచ్ మానం లక్ష్మయ్య కార్యదర్శి సమ్మయ్య ప్రశంస పత్రంతో సన్మానం అందుకున్నారు. ఎంపీపీ రాణిబాయ్. జెడ్పిటిసి అరుణ, పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను విడుదల చేయాలి

నవతెలంగాణ ములుగు

తీన్మార్ మల్లన్న వెంటనే విడుదల చేయాలని తీన్మార్ మల్లన్న నివాసం'లో వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించిన తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్, కుంభం శ్రీనివాస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాదులో తీన్మార్ మల్లన్న నివాసంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాం, పోటీ పరీక్షల పేపర్ లీకేజీ, రైతుల వడగండ్ల వానలతో ఇబ్బందులు వింటన్నిటిపై ప్రజల ఆలోచనా విధానం మారాలని, ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కి జైల్లో నిర్బంధించడం పిరికి పంద చర్య అన్నారు. రాబోయే ఆరు నెలల్లో మీ కుటుంబ పాలనను అంతం చేస అమరులు కలలుగన్న మరో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటకై పోరాటానికి సిద్ధం అవుతున్నామన్నారు. తీన్మార్ మల్లన్న 7200 టీం సభ్యులు, శ్రీకాంత్ రెడ్డి, మార్త శ్రీనివాస్, వెంకన్న, తీన్మార్ మల్లన్న అభిమానులు పాల్గొన్నారు.

స్టిక్కర్‌తో... లిక్కర్ దందా..?

లాభార్జనే ధ్యేయంగా మద్యం అమ్మకాలు - స్టిక్కర్ వేసి క్వాటర్ బాటిల్ పై రూ.15 అదనం

బెల్ట్ షాపులు క్వాటర్ పై అదనంగా 20 రూపాయలు - మందుబాబుల నిలువు దోపిడి

అనుమానం వచ్చిన బెల్ట్ షాప్‌పై వైన్స్ యాజమాన్యం తనిఖీ

శుభకార్యాలకు బయట నుండి మద్యం కొనుక్కొని పోవాలంటే సామాన్య జనాలు వణుకు

చోద్యం చూస్తున్న ఆభ్కారీ శాఖ

నవతెలంగాణ - ఖానాపురం

రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడంలో మద్యం అమ్మకాలు ముఖ్య భూమిక పోషిస్తుంది. దీనిని అదునుగా చేసుకున్న వైన్ షాప్ యాజమాన్యులు విచ్చలవిడిగా మద్యం అమ్ముతూ స్టిక్కర్ దందాలు తెరమీదకి తీసుకోచ్చారు. రాష్ట్రానికి ఆదాయం చేకూర్చడంతోపాటు వైన్ షాపుల యాజమాన్యం కోట్లకు పడగెత్తాలిఅనే అత్యాశతో మద్యం ప్రజల అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి మూడు వైన్ షాపులు మంజూరు గాక ఒకటి అశోక్‌నగర్ లోనూ, మిగతా రెండు మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకున్నారు.ఈమూడు వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి మద్యం సీసాలపై స్పెషల్ స్టిక్కర్లు వేసి ఎక్కువ ధరలకు బెల్టు షాపులకు మద్యం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఎమ్మార్పీ రేట్లపై అమ్మితే లాభం రాకపోవడంతో స్టిక్కర్ అనే దారిని ఏర్పరచుకొని క్వాటర్ సీసా ఎమ్మార్పీ రేట్లపై రూ.15, ఆఫ్ బాటిల్ పై రూ. 30. ఫుల్ బాటిల్ పై రూ.60. బీరు సీసా పై రూ.15 అదనంగా విధించి మద్యం బెల్టు షాపులకు తరలిస్తున్నారు. బెల్ట్ షాప్ యాజమాన్యం క్వార్టర్ పై అదనంగా 20 రూపాయలు వేసి మందుబాబులకు అమ్ముతున్నారు. దీంతో మందుబాబుల జేబులకు చిల్లులు పడడమే కాకుండా వారిని నిలువునా దోచుకుంటున్నారు. వైన్స్ యాజమాన్యం మండలంలో స్టిక్కర్ వేసిన మద్యాన్ని మాత్రమే అమ్మకాలు జరపాలని బెల్ట్ షాపులకు ఆంక్షలు విధిస్తున్నారు. స్టిక్కర్లేని మద్యం అమ్మకాలు జరిపితే బెల్టు షాపులపై వైన్స్ యాజమాన్యం తనిఖీ నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకొని బెల్ట్ షాపు వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారనేది సమాచారం. బెల్ట్ షాపులో తనిఖీ చేసే అధికారం వైన్స్ యాజమాన్యానికి ఎవరు ఇచ్చారని..? పలువురు బెల్ట్ షాప్ వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బెల్ట్ షాపుల చిట్టాలు వైన్స్ యాజమాన్యం దగ్గర ఉంచుకొని ప్రతి నెల ఏ బెల్ట్ షాపు వారు ఎంత మద్యం తీసుకెళ్తున్నారు అని లెక్కలు వేసి తక్కువగా మద్యం తీసుకెళ్లిన బెల్ట్ షాపులపై తనకి నిర్వహించి, స్టిక్కర్ ఉన్న మధ్యాన్ని అమ్ముతున్నారా లేదా..? బయట మద్యాన్ని తీసుకొచ్చి అమ్ముతున్నారా..? అనే కోణంలో వైన్స్ యాజమాన్యం బెల్ట్ షాప్‌లపై దాడులకు దిగుతున్నారని, బెల్ట్‌షాప్ వారు వాదనకు దిగితే మీకు లైసెన్స్ ఎక్కడిదని బెదిరింపులకు



గురి చేస్తూ పోలీసులను మీదకు ఉసిగొల్పుతున్నారని మనోవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో శంకర్ వైన్స్‌లో కల్తీ మద్యం అమ్ముతున్నారని ఆరోపణలపై కొన్ని రోజులు ఆప్కారి శాఖ వారు వైన్స్ స్వాధీనం చేసుకొని సీజ్ చేశారని, మళ్లీ వైన్స్‌తెరుచుకోవడంతో మద్యం కల్తీ జరుగుతుందని మందు ప్రియులు చర్చించుకుంటున్నారు. మారుమూల ఉన్న తండాలకు వెళ్లి గుడుంబాను గుర్తించి ధ్వంసం చేస్తున్న అప్కారి శాఖ వారు గల్లి గల్లిలో ఉన్న బెల్టు షాపులను ఎందుకు పట్టించుకుంటలేరు అందులో ఉన్న మతలబు ఏమిటని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.వైన్స్‌లో జరిగే తతంగా అంతాచూస్తూ కూడా పట్టింపు లేకుండా ఆప్కారిశాఖ ఏం చేస్తుందని..? చూసి చూడనట్టు ఉండడానికి గల కారణాలు ఏంటి..? కమిషన్ల కోసం వైన్స్ యాజమాన్యానికి కొమ్ముకాస్తుందని, ఎక్సైజ్ శాఖ పట్టించుకోని దుస్థితి ఏర్పడిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు మామూలు మత్తును వీడి మండల కేంద్రంలో వైన్స్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బెల్ట్‌షాప్‌ల వారు, ప్రజల కోరుతున్నారు.



బిక్షపతి, బాధితుడు

కుటుంబంలో దేవున్ని చేసుకుంటున్నాం, బంధువులు అందరూ వచ్చారు. నర్సంపేట నుండి మద్యం కొనుగోలు చేసుకుని వస్తుంటే ఖానాపురం వైన్స్ యాజమాన్యం నన్ను ఆపి మద్యం బలవంతంగా తీసుకొని, ఏం మాట్లాడాలన్నా వైన్‌షాప్‌కి వచ్చి మాట్లాడాలని బెదిరించారు. వైన్‌షాప్‌కు పోయి ఎన్ని విధాలుగా బతిలాడిన కాలవేలపడ్డ మద్యం ఇవ్వలేదు మా కుటుంబీకులు వచ్చి తగాదపడడంతో రాత్రి 9:30 కు మద్యం ఇచ్చారు.

మూవీకి క్లాప్ కొట్టిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి


గ్రామీణ ప్రాంతాల్లో జరిగే వాస్తవాలను ప్రేమ కథ రూపంలో చిత్రీకరించడం అభినందనీయమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని హరిజన కాలనీ (విష్ణుపురం) గ్రామానికి చెందిన సుంకరి శశివర్మ దర్శకత్వంలో రూపొందిస్తున్న నూతన మూవీని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి క్లాప్ కొట్టి యువ నటీనటులతో మూవీ షూటింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో జరిగే మూవీ చక్కగా రావాలని ఆకాంక్షించారు. పాలకుర్తి ప్రాంతానికి చెందిన నిరుపేద యువకుడు సుంకరి శశి వర్మ దర్శకత్వంలో నూతన మూవీ తీయడం అభినందనీయమన్నారు. శశి వర్మ దర్శకత్వంలో రూపొందించే ప్రేమ కథ చిత్రం సినీ రంగానికి ఆదర్శం కావాలని సినీ రంగంలో పాలకుర్తికి ప్రత్యేక గుర్తింపు ఉండాలని అన్నారు.శశివర్మ గొప్ప దర్శకుడుగా ఎదిగి మంచి సినిమాలు తీయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గువేరా ఫిలిమ్స్, ప్రొడక్షన్ నెంబర్ వన్ పతాకంపై తీసే నూతన మూవీకి ఈ ప్రాంతానికి చెందిన సుంకరి శశివర్మ దర్శకత్వం వహిస్తుండగా హీరో హీరోయిన్లుగా డాక్టర్ విశ్వాస్-దివ్య దత్తాత్రేయలు నటిస్తుండగా, మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి, కెమెరామెన్ పవన్ గుంటుకు, నిర్మాత రాము నేతృత్వంలో 'గ్రామీణ ప్రాంతంలో జరిగే వాస్తవిక ప్రేమకథా చిత్రం రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, హరిజన కాలనీ సర్పంచ్ బుర్క కుమార్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్లు అడ్డూరి మాధవరావు, కటారి పాపారావు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, సుంకరి బిక్షపతి శోభారాణి పాల్గొన్నారు.



గ్రామపంచాయతీకి పట్టింపేది - రోడ్డులో ఇంటి అక్రమ నిర్మాణం

నవతెలంగాణ - పాలకుర్తి

మండల కేంద్రంలో గల పద్మశాలి సంఘంలో రోడ్డునే ఆక్రమించుకొని ఇంటి నిర్మాణం చేస్తున్నప్పటికీ గ్రామపంచాయతీ అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తుంది. 1983లో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోడ్డును అక్రమంగా ఆక్రమించుకొని ఇంటి నిర్మాణం చేస్తున్నప్పటికీ పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీ అనుమతి పొందిన తరువాతనే ఇంటి నిర్మాణాలు చేయాల్సి ఉండగా ఎలాంటి అనుమతులు లేకుండా ఏకంగా 20 ఫీట్ల రోడ్డుని ఆక్రమించుకొని యదేచ్ఛగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చర్యలు చేపట్టి రోడ్లనుఆక్రమించుకొని ఇంటి నిర్మాణాలను చేపడుచున్న ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డునే ఆక్రమించుకొని ఇంటి నిర్మాణం చేస్తున్నప్పటికీ పంచాయితీ అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనర్హం.



వడ్డెరల హక్కుల సాధన కోసం ఉద్యమిద్దాం

రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివరాత్రి బిక్షం

నవతెలంగాణ-పెద్దవంగర



వడ్డెరల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివరాత్రి బిక్షం, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు పల్లపు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పోచంపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బిక్షం వడ్డెర సంఘం జెండా ఆవిష్కరించి, మాట్లాడారు. వడ్డెరలు ప్రతి రంగంలోనూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారన్నారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోవడంతో హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెరల హక్కుల సాధన కోసం గ్రామ స్థాయి నుంచి ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం వెంటనే వడ్డెర కులాస్తులను బీసీ జాబితా నుండి తొలగించి, ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడించి, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం గ్రామ నూతన కమిటీ, ఛాలెంజర్స్ యూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామవడ్డెర సంఘం అధ్యక్షుడిగా ఆలకుంట్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా ఓర్సు తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా శివరాత్రి ఎల్లయ్య, కోశాధికారిగా శివరాత్రి శ్రీకాంత్ ఎన్నికకాగా, ఛాలెంజర్స్ యూత్ అధ్యక్షుడిగా శివరాత్రి వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా శివరాత్రి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శివరాత్రి వెంకటేష్, కోశాధికారిగా శివరాత్రి సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు దండగల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు కుంచం సమ్మయ్య, మండల యూత్ అధ్యక్షుడు శివరాత్రి విష్ణు, చిన్నవంగర గ్రామ అధ్యక్షుడు శివరాత్రి యాకయ్య, మండల నాయకులు శివరాత్రి సోమనర్సు, శివరాత్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-తరిగొప్పుల

పదవ తరగతి విద్యనభ్యసించిన బ్యాచ్ 1983-84కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మండల కేంద్రంలో గల బాలుర పాఠశాలలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఆనాటి గురువులను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆనాటి గత స్మృతులను గుర్తుచేసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీడిగం సుధాకరు, జల్లి నరేందరు దామెర లుకా, రామిరెడ్డి, సామిల్, కృష్ణమూర్తి సంపత్, పాల్గొన్నారు

వెంకటస్వామికి డాక్టరేట్ ప్రధానం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

డివిజన్ కేంద్రంలో కాకతీయ మహిళా మార్క్స్, ప్రెస్ స్వచ్ఛంద సంస్థ సంస్థాపకులు, బహుజనవాది తాళ్ళపల్లి వెంకటస్వామికి ఏసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. పబ్లిక్ రూరల్ ఎంపవర్మెంట్ సర్వీస్ సొసైటీ ద్వారా ప్రభుత్వ, దాతృత్వ సంస్థల సహకారం అందినా, లేకున్నా గత 20ఏండ్లుగా దళిత, గిరిజన సాధికారతకై పాటు పడుతున్నామని తెలిపారు. కోవిడ్ విపత్తులో సైతం పారిశుధ్య కార్మికులు, నిరుపేదలకు సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందినట్లు పేర్కొన్నారు. తనకు ఇంతటి గౌరవానికి దోహదపడిన కాకతీయ మహిళా మార్క్స్ సభ్యులకు, బహుజన వాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవాలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలు జరుగుతున్నాయి. చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో ఈనెల 30వరకు కళ్యాణ, పట్టాభిషేక మహోత్సవంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి మాధవి దంపతులు, తల్లి ప్రేమలత, సోదరుడు పోలేపల్లి రాంరెడ్డి సంధ్య దంపతులు పాల్గొని, కుటుంబ సమేతంగా సూర్య భగవాన్ అభిషేక మహోత్సవం సందర్భంగా, మంత్రోచ్చరణలతో యాగం నిర్వహించారు. ఈ మేరకు రంజిత్ రెడ్డి మాట్లాడుతూ సేవాసమితి సభ్యులు సకల సౌకర్యాలు అందుబాటులో ఉంచారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో సేవా సమితి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్టుకు చెందిన కవయిత్రి సంకపల్లి కీర్తన రెడ్డి ఆధ్వర్యంలో 8వేల రూపాయల విలువైన పుస్తకాలనుగ్రంథాలయానికి వితరణ చేశారు. ఈసందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావు మాట్లాడారు.కవులు, రచయితలకు గ్రంథాలయాలతో అవినాభావ సంబంధం ఉందన్నారు. పుస్తకాలు పిల్లల జీవితాలకు ఉజ్వలమైన భవిష్యత్తును ఇస్తాయన్నారు. నిరుద్యోగులకు విజ్ఞాన సంపుటాలుగా ఉపయోగపడతాయన్నారు. పుస్తకాలు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి, కవిత, ఉదయశ్రీ, లైబ్రేరియన్ సిహెచ్.రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి పాల్గొన్నారు.

నేడు మండలంలో మంత్రి పర్యటన

నవతెలంగాణ-రాయపర్తి

నేడు మండలంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమం, పెర్కవేడులో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు రాయపర్తి, తీర్మాలయపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో మహిళలకు ఉచిత కుట్టు మిషన్‌ల పంపిణీ ఉంటుందని వివరించారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి కార్యకర్తలు అభివృద్ధి ప్రధాత ఎర్రబెల్లికి ఘన స్వాగతం తెలపడానికి రావలసిందిగా కోరారు.

భద్రాచలం తరహాలో వల్మీడీలో సీతారాముల కళ్యాణం





శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

వల్మిడి,పాలకుర్తి,బమ్మెరల పై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి

ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో శ్రీరామనవమి వేడుకలను జయప్రదం చేయాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 30న వల్మిడి లో జరిగే సీతారాముల కళ్యాణం వేడుకలు భద్రాచలం తరహాలో నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులను,ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని వల్మీడీ లో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలోశ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ వల్మిడి, పాలకుర్తి, బమ్మెర గ్రామాలను టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. ఈనెల 30న వల్మీడీలో జరిగే సీతారాముల కళ్యాణానికి పదివేల మంది భక్తులు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. సీతారమ చంద్ర స్వామి కళ్యాణానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి భద్రాద్రికి మించిన వైభోగం దక్కేలాగా అభివృద్ధి పరుస్తున్నట్లు మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. భద్రాద్రి దేవాలయానికి ఉన్నంత ప్రాశస్త్యం చరిత్ర వల్మీడీ దేవాలయానికి కూడా ఉందని ఆయన చెప్పారు. వల్మిడి గుట్టను విస్తృతంగా అభివృద్ధి చేస్తూ దేవాలయంలో 11 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి ఎర్రబెల్లి వివరించారు. కళ్యాణ మండపం గుట్ట మీదకు రోడ్డు వంటి సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు.శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి ఐదు లక్షలు విరాళాన్ని అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్డిఓ రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని వసంత. జిల్లా వైద్యాధికారి మహేందర్ వర్ధన్నపేట ఏసీపి సుందరగిరి శ్రీనివాసరావు, వల్మిడి,పాలకుర్తి ఆలయాల చైర్మన్లు వీరమల్ల జైహింద్, వెనక దాసుల రామచంద్రయ్య శర్మ. సర్పంచులు కత్తి సైదులు, వీరమనేని యాకాంతరావు, బొమ్మగాని కొమరయ్య, గుగులోతు లక్పతి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ఎంపీటీసీ సోమనారాయణ, వల్మిడి ఉపసర్పంచ్ నీరటి సోమయ్య, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవా నాయక్, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి వీరమల్ల రాజు, ఆలయ సలహా సంఘం సభ్యులు వీరమల్ల బాబురావు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పంగ సైదులు, నాయకులు వీరమల్ల దేవేందర్, చెరుకు ప్రభాకర్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఉల్లేపల్లిలో సీతారామచంద్ర ఆలయ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర స్వామి ఆలయం, ముత్యాలమ్మ దేవాలయాలను ఆదివారం శాస్రోక్తంగా పూజలు, హెూమం, నిర్వహించి ప్రారంభించారు. ఉల్లేపల్లి సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్, సునీత దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్త తవిసి వీరభద్రం సుజాత దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న వేడుకలు కొనసాగుతున్నాయి. అర్చకులు పాలకుర్తి గౌతమ్ శర్మ సిద్దాంతి, యోగనంద స్వామి, శ్రీకాంత శర్మ, నాగశంకర శర్మ, లక్ష్మణ స్వామిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు గణపతి పూజ, గోపూజ, సకల దేవతల ఆరాధన, జలాధివాసం, ధాన్యాది వాసం, పుష్పాది వాసం, ఫలాభీవాసం, గణేష్ ఓనం, రామచంద్ర స్వామి యజ్ఞం, ముత్యలమ్మ తల్లికి విశేష అభిషేకం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం గ్రామ వీధుల్లో రామచంద్ర స్వామికి శోభాయాత్ర నిర్వహించారు. గ్రామంలోని భక్తులు శోభ రథం వద్దకు చేరుకుని పూజలు చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో నేడు ఉదయం 6గంటలకు సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్టాపన, 11గంటలకు గ్రామ శివారులోని ముత్యాలమ్మ ఆలయంలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన, ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య తండ సర్పంచ్ భూక్య సేవ్యానాయక్, లూనావత్ తండ సర్పంచ్ లూనావత్ వీరమల్లు, గ్రామ పెద్దలు చలమల్ల శ్రీనివాస్ రెడ్డి, మోర చినవెంకన్న, బొడ్డు వెంకన్న, సోమ సత్యం, సోమ లక్ష్మినారాయణ, భద్రయ్య, మోర పెద వెంకన్న, అలువాల వెంకన్న, ఎంపీటీసీ భూక్య జ్యోతి రామ్మూర్తి నాయక్, వంకాయలపాటి తిరుమలరావు, బాలిని ధర్మారం సర్పంచ్ దార ఆనంద్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

ముప్పారం గ్రామ సర్పంచ్ చీకటి ప్రవీణ్



నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ చేసినట్లు ఆ గ్రామ సర్పంచ్ చీకటి ప్రవీణ్ గౌడ్, ఎంపీటీసీ కదిర జగన్ గౌడ్ శ్రీ రామగిరి పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న తెలిపారు. మండలంలోని చిన్న ఉపారం గ్రామంలో భూమి పూజ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన చేసేందుకు గ్రామస్తులం కలిసి నిర్ణయించుకున్నామన్నారు. దానికి స్థలదాత ఇడుప యాకాంతం స్థలాన్ని సంతోషంగా ఇచ్చారని ఇవ్వడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. గ్రామస్తులు హర్ష వ్యక్తం ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మరబోయిన ఎల్లయ్య , గ్రామ పెద్దలు, యా దవ కుల పెద్దలు మరియు యంగ్ స్టార్ యూత్ అధ్యక్షులు మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గౌండ్ల, గీత వృత్తిదారులకు జాతిపిత కామ్రేడ్ ధర్మ బిక్షం

గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి చిర్ర వెంకటేశ్వర్లు గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు

గౌండ్ల, గీత వృత్తిదారులకు పేద ప్రజలకు జాతిపిత ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఎంపీ,ఎమ్మెల్యే, జాతీయ గీతా వృత్తిదారుల నిర్మాత కామ్రేడ్ ధర్మ బిక్షం అని ఆయన ఆశయాలు కొనసాగించేందుకు ముందుకు సాగుతామని గీతపని వారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకటేశ్వర్లు గౌడ్అన్నారు. కామ్రేడ్ ధర్మ బిక్షం 12వ వర్ధంతి మండలంలోని నైనాల స్టేజ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక గౌడన్నలతో కలిసి ఆయన మాట్లాడుతూ అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి పేదల హక్కుల గొంతుకగా నిలిచిన బిక్షం ఆశయాలను కొనసాగిస్తామన్నారు.

ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయండి..

నెల్లికుదురు మండలంలో 27న నిర్వహించే పోరు యాత్రకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు చిర్ర సత్యనారాయణ, బత్తిని అజయ్,పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, నాణెం పెంటయ్య, సోమయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.



వార్డు కౌన్సిలర్ భిక్షంకు పితృవియోగం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మునిసిపాలిటీ 12వార్డుకౌన్సిలర్ బయ్య భిక్షం తండ్రి బయ్య నారాయణ(82) కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కౌన్సిలర్ ఇంటికి చేరుకుని నారాయణ మృతదేహానికి పూల మాల వేసినివాళులర్పించారు.అనంతరం బీఆర్ఎస్నాయకుడు తేజావత్ రవీందర్ నాయక్, వైద్యాధికారి డా. గుగులోత్ రవినాయక్ నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అదే విధంగా అనారోగ్యంతో మృతి చెందిన తానంచర్ల అజ్మీర తండా అజ్మీర రూప్లీ భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.